RNI.No.TELTEL/2000/00272
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and register.
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 | సంచిక :250 | హైదరాబాద్ | శుక్రవారం,నవంబర్ 22, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



## బీఆర్ఎస్ మహాధర్నాకు
# హైకోర్టు గ్రీన్ సిగ్నల్

- సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు అనుమతి
- వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది
- బీఆర్ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది
- ఇప్పుడు హైకోర్టు తీర్పుతో.. తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం

## మూసీ వరం కావాలి...
# శాపం కాదు

- మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం..
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- "నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది
- మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం
- ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం
- బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపడతాం..
- పర్మిషన్ ఉన్న ఇండ్లకు నష్టపరిహారం చెల్లిస్తాం



హైదరాబాద్

హైదరాబాద్ కు మూసీ వరం కావాలి కానీ శాపం కావద్దొని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవంపై ఎక్స్ పోస్టులో సీఎం ఎమోషనల్ అయ్యారు. నదుల వెంట నాగరికత వర్ధిల్లాలని, వాటిని కనుమరుగయ్యేలా చేస్తే మనిషి మనుగడే ప్రశ్నార్థకం అవుతుందని హెచ్చరించారు. ప్రజారోగ్యం, పటిష్ఠ ఆర్థిక పర్యావరణ కోణాల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్ కు మూసీ ఒక వరం కావాలని అభిప్రాయపడ్డారు. కానీ శాపంలా మారకూడదని చెప్పారు. మూసీని ప్రక్షాళన చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు. ఇది ఈ తరానికే కాదు, భావి తరాలకు సైతం మేలు చేసే నిర్ణయం అని పేర్కొన్నారు.



## అదానీ, మోదీ
# ఇద్దరూ ఒక్కటే

- అదానీని అరెస్ట్ చేయాల్సిందే
- 'సెకీ ఒప్పందాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టాలి
- అదానీని అరెస్ట్ చేసి విచారిస్తే సెకీ అక్రమాలు వెలుగులోకి వస్తాయి
- అదానీ విద్యుత్ ఒప్పందాల్లో అవినీతిపై అమెరికా కోర్టులో కేసులు కూడా పెట్టారు.
- భారత, అమెరికా చట్టాలను గౌతం అదానీ ఉల్లంఘించారు
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

# తొలిసారిగా కాగ్ పదవిలో తెలుగు వ్యక్తి

- నూతన్ కాగ్‌గా కొండ్రు సంజయ్ మూర్తి
- నేడు రాష్ట్రపతి ముర్ము సమక్షంలో పదవీ స్వీకారం
- అమలాపురం మాజీ ఎంపీ కేఎస్సార్ మూర్తి తనయుడే సంజయ్ మూర్తి
- ఇప్పటిదాకా గిరీశ్ చంద్ర ముర్ము కాగ్ గా బాధ్యతలు నిర్వర్తించారు.





# ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుంది

- వారు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు.. భట్టి విక్రమార్క వార్నింగ్
- ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుంది
- ముఖాముఖీ కార్యక్రమానికి రావడం జరిగింది
- కేసీఆర్ ప్రభుత్వం ఎప్పుడు గడిల మధ్య ఉండి పాలన చేసింది
- విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టీ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం

హైదరాబాద్

కుల గణనపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. కుల గణన అడ్డుకోవాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కొందరు దోపిడీ దారులు కులగణనపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎందరు కుట్ర చేసినా కుల గణనను విజయవంతం చేస్తామని అన్నారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మీడియా సమావేశం



# మోదీకి అరుదైన గౌరవం

- అత్యున్నత పురస్కారాలతో సత్కరించిన డొమెనికా, గయానా
- కొవిడ్ సమయంలో తమ దేశానికి మోదీ అందించిన సహాయ సహకారాలకు గానూ ఈ అవార్డును అందించారు.

## డిసెంబర్ 9వ తేదీ నుంచి
# అసెంబ్లీ సమావేశాలు

- సమావేశాల్లో దాని మీదే ఫోకస్
- రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది
- అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది.
- డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది



హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై స్పష్టత వచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి క్లారిటీ వచ్చింది. సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు ప్లాన్ చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికలు అప్పుడే.. డిసెంబర్ 7వ .

## 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డుల ఎత్తివేత

- 20.4 కోట్ల రేషన్ కార్డుల డిజిటలీకరణ పూర్తి
- 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డుల ఏరివేత: కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ
- ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా దేశంలో మొత్తంగా 80.60 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం
- దేశవ్యాప్తంగా 5.33 లక్షల చౌక ధరల దుకాణాలకు ఈపోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి

# అన్నింటిలో కాంగ్రెస్ సర్కార్ విఫలం

- మాజీ మంత్రి హరీష్‌రావు ఘాటు విమర్శలు
- ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది
- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలమైంది
- దళిత గిరిజన అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతోంది

హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్‌రావు ఘాటు విమర్శలు చేశారు. గురువారం అందోల్ మండలం మాసాన్ పల్లీ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రేవంత్ రెడ్డి రైతులకు తొమ్మిది హామీలను అమలు చేస్తామని ప్రకటించారని.. ఇందులో ఏ ఒక్క హామీనైనా నెరవేర్చగలిగారా అంటూ విమర్శలు గుప్పించారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలమైందని వ్యాఖ్యలు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో, పెట్టుబడి సాయం



# సంపాదకీయం

## శ్రీలంక ఎన్నికల్లో వామపక్షం రికార్డు

సెప్టెంబరు 21న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో తొలిసారిగా వామపక్ష నేత అనుర కుమార దిశనాయకే విజయం ఒక పెద్ద మలుపు. నవంబరు 14న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో గత అనేక రికార్డులను బద్దలు కొట్టి నేషనల్ పీపుల్స్ పవర్(ఎన్‌పిపి) మూడింట రెండొంతుల మెజారిటీతో 225కు గాను 159 సాధించి లంక చరిత్రలో సరికొత్త రికార్డు నమోదు చేసింది. ఈ పార్టీకి గరిష్టంగా 130 స్థానాలు వస్తాయని ఎన్నికల పండితులు అంచనాలు వేశారు. జనతా విముక్తి పెరుమన(సంఘటన), దానితో పాటు మరో 27 వామపక్ష పార్టీలు, సంస్థలు, ప్రజా సంఘాలు కలసి నేషనల్ పీపుల్స్ పవర్(ఎన్‌పిపి) పేరుతో ఒక కూటమిగా పోటీ చేశాయి. అన్నింటికంటే ముఖ్య అంశం తమిళ, ముస్లిం మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆ పార్టీ చొచ్చుకుపోవటం ఎవరూ ఊహించని పరిణామం. సోమవారం నాడు కొత్త మంత్రివర్గం కొలువు తీరింది. లంక ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని నూతన ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో అన్న అనుమానాలను పరిశీలకులు వ్యక్తం చేస్తుండగా వామపక్ష ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆశలు, విశ్వాసం ప్రజల్లో వ్యక్తమైంది. గత ప్రభుత్వం ఐఎంఎఫ్‌తో కుదుర్చుకున్న ఒప్పందాల అమలు ప్రజల్లో వ్యతిరేకతను పెంచటం కూడా ఎన్‌పిపి విజయానికి దోహదం చేసిందని చెప్పవచ్చు. అధ్యక్ష ఎన్నికల్లో అనుర కుమారకు 42.3శాతం ఓట్లు రాగా పార్లమెంటు ఎన్నికల్లో 61.68శాతం వచ్చాయి. 2010 ఎన్నికల్లో మహింద్ర రాజపక్సే పార్టీకి 60.33శాతమే ఇప్పటి వరకు రికార్డు. అదే విధంగా పార్లమెంటులో 2020ఎన్నికల్లో అదే పార్టీకి 145 సీట్ల రికార్డును 159తో ఎన్‌పిపి బద్దలు కొట్టింది. ఇరవై రెండు జిల్లాలకు గాను 2010రాజపక్సే 19చోట్ల ఎక్కువ సీట్లు సంపాదించగా ఈసారి ఎన్‌పిపి 21 జిల్లాల్లో మెజారిటీ సాధించింది. తమిళులు మెజారిటీగా ఉన్న బట్టికలోవాలో మాత్రమే రెండోస్థానంలో ఉంది. వీటన్నింటిని చూసినపుడు కేవలం మెజారిటీ సింహళీయుల, మైనార్టీ వ్యతిరేకుల పార్టీ అన్న ముద్రను ఎన్‌పిపి పోగొట్టుకుంది. ఇది ఎలా జరిగింది, కారణాలేమిటి? అన్న విశ్లేషణలు జరుగుతున్నాయి. జాతుల పరంగా మెజారిటీ, మైనార్టీ సామాజిక తరగతుల ఛాంపియన్లుగా తరతరాలుగా ముద్ర పడిన పార్టీల మీద జనం విశ్వాసం కోల్పోవటమే దీనికి ప్రధాన కారణం. కరోనాకు ముందు దీర్ఘకాలం ఉన్న ఉగ్రవాద సమస్య, తరువాత తలెత్తిన ఆర్థిక సంక్షోభాలతో అందరూ దెబ్బతిన్నారు. దుర్భరపరిస్థితుల నుంచి సాంప్రదాయ పార్టీలేవీ గట్టెంకించలేవన్న భావన ఓటర్లలో బలంగా తలెత్తింది. అధ్యక్ష ఎన్నికల తరువాత ఎస్‌జెపి అనురకుమారను వ్యతిరేకించే శక్తులు చేతులు కలిపితే పార్లమెంటులో మెజారిటీ సాధిస్తారని వేసిన అంచనాలన్నీ తప్పాయి. లంక రాజ్యాంగం ప్రకారం 225 స్థానాలలో 196 మందిని నియోజకవర్గాల ప్రాతిపదికన ఎన్నుకుంటారు. మరో 29 స్థానాలను పార్టీలకు వచ్చిన ఓట్ల దామాషా ప్రకారం వాటికి సీట్లు కేటాయిస్తారు. ఎన్‌పిపి 141నియోజవర్గాల్లో గెలవగా దామాషా ఓట్లతో 18 స్వంతం చేసుకుంది. 2020 ఎన్నికలలో ఎన్‌పిపికి కేవలం మూడు స్థానాలు మాత్రమే వచ్చాయి. ఐదేండ్ల క్రితం కేవలం 3.16శాతం ఓట్లు తెచ్చుకున్న వామపక్ష నేత 42.3శాతం ఓట్లతో ప్రథమ స్థానంలో నిలవటం, రెండవ ప్రాధాన్యతా ఓట్లలెక్కింపులో 55.89శాతం ఓట్లతో విజయం సాధించటం తెలిసిందే. ఆ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ ఎస్‌జెపి అభ్యర్థి సాజిత్ ప్రేమదాస 32.76శాతం, అధ్యక్షుడు రానిల్ విక్రమ సింఘే(ఎన్‌డిఎఫ్) స్వతంత్ర అభ్యర్థిగా 17.27శాతం ఓట్లతో మూడో స్థానంలో ఉన్నారు. మిగిలిన ఓట్లను 35 మంది ఇతర అభ్యర్థులు తెచ్చుకున్నారు. అక్కడి విధానం ప్రకారం అధ్యక్ష పదవికి ఎందరైనా పోటీ పడవచ్చు. ప్రతి ఓటరూ ముగ్గురికి ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేయవచ్చు. నిబంధన ప్రకారం 50శాతం పైగా ఓట్లు తెచ్చుకున్నవారినే విజేతగా ప్రకటిస్తారు. అలా రాని పక్షంలో మొదటి ఇద్దరిని మినహాయించి మిగిలిన వారిని పోటీ నుంచి తొలగిస్తారు. వారికి వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్యతా ఓట్లు ఎవరికి ఉంటాయో వారికి కలిపి 50శాతంపైగా తెచ్చుకున్నవారిని విజేతగా నిర్ధారిస్తారు. ఆ ప్రకారం వామపక్ష నేతకు 55.89 శాతం వచ్చాయి. శ్రీలంక నూతన రాజ్యాంగం ప్రకారం 1982 తరువాత జరిగిన ఎన్నికల న్నింటిలో గెలిచిన వారందరూ మొదటి రౌండులోనే 50శాతం పైగా సంపాదించుకొని గెలి చారు. తొలిసారిగా రెండో ప్రాధా న్యత ఓటును పరిగణన లోకి తీసుకొని విజేతను నిర్ణయిం చారు. ముందే చెప్పు కున్నట్లు పార్లమెంటు ఎన్నికల్లో కూడా కొత్త రికార్డులు నమోద య్యా యి. వామపక్ష ఎన్‌పిపికి వ్యతి రేకంగా సాజిత్ ప్రేమదాస, రానిల్ విక్రమసింఘే తమ విభేధాలను పక్కన పెట్టి ఒకే అభ్యర్థిని నిలిపారు. అయినప్పటికీ ఫలితం లేకపోయింది. అధ్యక్ష ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు కలిపి 50శాతంపైగా ఓట్లు వచ్చాయి. అదే పార్లమెంటు ఎన్నికలలో ఎస్‌జెపికి 17.66. ఎన్‌డిఎఫ్‌కు 4.49శాతం చొప్పున ఓట్లు వచ్చాయి. ఎస్‌జెపికి అంతకు ముందు 54 సీట్లు ఉండగా ఈసారి 40కి తగ్గాయి. ఎన్‌డిఎఫ్‌కు కొత్తగా ఐదు సీట్లు వచ్చాయి. తిరుగులేని సోదరులుగా పేరుతెచ్చుకొని, అత్యంత హీన చరిత్రను మూటగట్టుకున్న శ్రీలంక పొడుజన పెరుమన(ఎస్‌ఎల్‌పిపి)కి గత ఎన్నికల్లో 59శాతం ఓట్లు తెచ్చుకోగా తాజా ఎన్నికల్లో 2.57శాతం మాత్రమే తెచ్చుకొని పోటీ నుంచి వైదొలగాల్సి వచ్చింది. అదే పార్లమెంటు ఎన్నికల్లో 3.14శాతం ఓట్లతో 145లో 142 పోగొట్టుకొని కేవలం మూడు సీట్లు మాత్రమే తెచ్చుకుంది. శ్రీలంక 74 సంవత్సరాల స్వాతంత్ర్య చరిత్రలో 38 ఏండ్ల పాటు అధికారంలో ఉండి చరిత్ర సృష్టించిన యుఎన్‌పి 0.59శాతం ఓట్లు తెచ్చుకొని ఒక్క సీటుకు పరిమితమైంది. అనూహ్యమైన అనుర కుమార విజయం తరువాత ఎన్‌పిపిలో ప్రధాన భాగస్వామిగా ఉన్న జనతా విముక్తి పెరుమన (జెవిపి) వైఖరిలో వచ్చిన మార్పు లేదా ఎత్తుగడల్లో భాగంగా అన్ని సామాజిక తరగుతులకు అది దగ్గరైంది. వారి విశ్వాసాన్ని చూరగొంది. అధ్యక్ష-పార్లమెంటు ఎన్నికల మధ్య ఉన్న రెండునెలల వ్యవధిని అది ఉపయోగించుకుంది. తమిళులు, ముస్లింలు గణనీయంగా ఉన్న ఉత్తర, తూర్పు ప్రాంతాలలో ఆ సామాజిక తరగతులకు చెందిన వారినే అభ్యర్థులుగా నిలిపారు. ఆ స్థానాల్లో అంతకు ముందు పాతుకుపోయిన నేతలందరినీ చిత్తు చిత్తుగా ఓడించారు. తమిళులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఇలంకారు తమిళ అరసు కచ్చి(ఐటిఎకె) పార్టీ 1949 నుంచి పని చేస్తున్నది. తమిళులు ఎక్కువగా ఉన్న జాఫ్నా జిల్లాలోని నాలుగు సీట్లలో దీనికి ఒక సీటు రాగా ఎన్‌పిపి మూడు తెచ్చుకుంది. ఇలాంటిదే మరో జిల్లా బట్టికలోవాలో ఎన్‌పిపికి ఒకటి, ఐటిఏకి మూడు వచ్చాయి. ఇక్కడ మాత్రమే ఎన్‌పిపి వెనుకబడింది. పార్లమెంటు ఎన్నికల్లో 2.31శాతం ఓట్లు, ఎనిమిది సీట్లతో మూడోస్థానంలో ఉంది. అధ్యక్ష ఎన్నికల్లో తమిళులు ఉండే ప్రాంతాలలో కేవలం పదిశాతం అంతకంటే తక్కువ ఓట్లు తెచ్చుకున్న ఎన్‌పిపి పార్లమెంటు ఎన్నికలకు వచ్చేసరికి 25 నుంచి 42శాతం వరకు పెంచుకుంది. ఎన్‌పిపికి తిరుగులేని మెజారిటీ వచ్చిన కారణంగా అనేక పార్టీల మాదిరి అది కూడా నిరంకుశంగా వ్యవహరిస్తుందా అన్న చర్చను కూడా కొందరు లేవనెత్తుతున్నారు. లంక అధ్యక్షుడికి కార్యనిర్వాహక అధికారాలు ఉన్న కారణంగా గత పాలకులు అడ్డగోలుగా వ్యవహరించారు. దానికి పార్లమెంటులో మెజారిటీ కూడా తోడైంది. ఈ కారణంగానే అధ్యక్షుడు గొటబయ రాజపక్సే ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకోవటంతో తలెత్తిన నిరసన కారణంగా అధ్యక్ష భవనంపై దాడితో మిలిటరీ రక్షణతో దేశం వదలి పారిపోవాల్సి వచ్చింది. నూతన రాజ్యాంగాన్ని తీసుకువచ్చి అధ్యక్షుడికి ఉన్న అపరిమిత అధికారాలను తొలగిస్తామని గతంలో వాగ్దానం చేసిన పార్టీలేవీ నిలబెట్టుకోలేదు. ఇప్పుడు ఎన్‌పిపి కూడా అదే వాగ్దానం చేసింది. ఇది కూడా కొత్త రాజ్యాంగాన్ని తెస్తుందా, ఇతర పార్టీల బాటలోనే ఉన్నదాన్నే కొనసాగిస్తుందా అన్న అనుమానాలు ఉన్నాయి. లాటిన్ అమెరికాలో వామపక్షాలు అధ్యక్ష, ప్రధాని పదవులు పొందుతున్నప్పటికీ పార్లమెంట్లలో మెజారిటీ తెచ్చుకోలేని కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇప్పుడు లంకలో అలాంటి పరిస్థితి ఏర్పడకుండా స్పష్టమైన తీర్పు వచ్చింది. అందువలన ఎన్‌పిపి తన అజెండాను అమలు జరిపేందుకు ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవు. లాటిన్ అమెరికా వామపక్షాల మాదిరే ఉన్న వ్యవస్థపునాదుల మీదనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందా లేక వ్యవస్థను మార్చేందుకు ప్రయత్నిస్తుందా అన్నది చూడాల్సి ఉంది. 2022లో అధికారానికి వచ్చిన ప్రభుత్వం ఐఎంఎఫ్, ఇతర అంతర్జాతీయ సంస్థల షరతులన్నింటికీ తలవూపి రుణాలు తీసుకుంది.

# పట్టణ మహిళలపై గాలి కాలుష్య దుష్ప్రభావాలు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఢిల్లీ, ముంబాయి లాంటి భారత మహానగరాలు గాలి కాలుష్య కుంపట్ల వలె మారాయని, అలాంటి గరళ గాలి కాలుష్యాలతో నగరవాసులు ఊపిరి బిగబట్టుకొని బతుకులు ఈడుస్తున్నారని స్పష్టం అవుతున్నది. అత్యంత తీవ్రమైన గాలి కాలుష్య నగరాల్లో భారతదేశ మహానగరాలే ముందు వరుసలో ఉంటున్నాయి. శీతాకాలం సమీపిస్తున్న వేళ మహానగరాల గాలి కాలుష్యం జడలు విప్పనుంది. ప్రమాదకర స్థాయిలో గాలి కలుషితం రావడంతో వాహనాల నియంత్రణ లేదా రద్దు చేయడం లాంటి చర్యలు కొంత వరకు మాత్రమే ఫలితాలను ఇస్తున్నాయి. నగరాల సమీప వ్యవసాయ క్షేత్రాల్లో పెద్ద ఎత్తున వ్యర్థాలను కాల్చడంతో పిఎమ్ 2.5 కాలుష్యం తీవ్రరూపం దాల్చుతున్నది. నగర పురుషులు, మహిళలు సమానంగా కాలుష్యం బారిన పడినప్పటికీ స్త్రీలపై గాలి కాలుష్య దుష్ప్రభావాలు మరింత భయపెడుతున్నాయి. గర్భిణి స్త్రీలు కలుషిత గాలి పీల్చడంతో కడుపులో ఉన్న బిడ్డ ఎదుగుదలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతున్నది. దాని ప్రభావంతో మిస్‌క్యారేజ్ లేదా అబార్షన్ కావడం, నెలలు నిండాకుండానే ప్రసవాలు, తక్కువ బరువు కలిగిన శిశువులు పుట్టడం, ప్రసవానంతర తల్లిబిడ్డల అనారోగ్యాలు జరుగుట గమనించారు. తక్కువ బరువుతో పుట్టిన పిల్లల్లో మరణాల రేటు 20 రెట్లు అధికంగా ఉంటాయని, అసంక్రమిక వ్యాధులు పెరగవచ్చని వింటున్నాం. మహిళా కార్మికుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న వేళ వారిపై గాలి కాలుష్య ప్రభావం పెరిగి రేపటి తరం భవిత సన్నబారుతున్నట్లు తేలింది. ఇంట్లో వంట చెరుకు, పిడకలు లేదా బొగ్గుతో వంట చేసే మహిళల ఆరోగ్యంపై గాలి కాలుష్య ప్రభావం, గోరు చుట్టలపై రోకలి పోటు వలె, అనేక రెట్లు పెరుగుట గమనించారు. హృదయనాళ సంబంధ అనారోగ్యాలు, ఫర్టిలిటీ (వంధ్యత్వం) సమస్యలు, మానసిక అనారోగ్యాలు, ఏకాగ్రత లోపాలు, ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులు, ఆటిజమ్ లేదా మూగవ్యాధి లాంటివి మహిళల్లో గాలి కాలుష్యంతో పెరుగుతున్నాయి. వ్యవసాయం లేదా భవన నిర్మాణ రణగాల్లో పని చేస్తున్న మహిళల దుస్థితి వర్ణనాతీతం. రుతుస్రావం ఆగిన మహిళల్లో గాలి కాలుష్యంతో ఎముకల సాంద్రత తగ్గడం, గర్భాషయంపై ప్రతికూల ప్రభావాలు, ఎదుగుదల ఆగిపోవడం, అలర్జీ, అస్తమా, న్యుమోనియా, టిబి లాంటి ప్రమాదకర వ్యాధులు జడలు విప్పుతున్నాయి. మహిళా సఫాయి కార్మికులపై గాలి కాలుష్య ప్రభావం ఆరు రెట్లు అధికంగా నమోదు కావడంతో శ్వాసకోశ అనారోగ్యాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గర్భిణి స్త్రీలు, పాలిచ్చే తల్లులపై గాలి కాలుష్యం ఏదో తెలియని పగ తీర్చుకుంటున్నది. గాలి కాలుష్య దుష్ప్రభావాలను కట్టడి చేయడానికి ఎక్కువ నీరు తాగడం, అనారోగ్యం బారిన పడిన వెంటనే వైద్యులను సంప్రదించడం, మాస్కులు ధరించడం, యూవి కాంతికి దూరంగా ఉండడం, కొన్ని రకాల మొక్కలను ఇంట్లో పెంచకుండా ఉండడం, ఎయిర్ ప్యూరిఫైయర్లను వాడుకోవడం, కలుషిత గాలికి వీలైనంత వరకు దూరంగా ఉండడం లాంటివి నేటి నగర మహిళలు పాటించాలి. గర్భిణి స్త్రీలకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయడం, అదనపు పోషకాహారం అందించడం, పని గంటలను పునర్ సమీక్షించడం, అవసరమైన విశ్రాంతిని అందించడం లాంటివి సత్ఫలితాలను ఇవ్వవచ్చు. మహిళలకు గాలి కాలుష్యం పట్ల అవగాహన చాలా స్వల్పంగా ఉండడంతో పెను ప్రమాదాలు పొంచి ఉన్నట్లు పేర్కొంటున్నారు. మహానగరాల రేపటి పౌరులు గాలి కాలుష్యం బారినపడి బక్కచిక్కిన బతుకులను ఈడ్చుతూ, పుట్టబోయే బిడ్డలు సహితం అనారోగ్యాలతో పుట్టడం, శిశు మరణాలు కూడా నమోదు కావడం విచారకరం. ఈ విధంగా గాలి కాలుష్య ప్రభావాన్ని తెలుసుకుంటూ జాగ్రత్తగా రేపటి అడుగులు వేయాలని కోరుకుందాం.

# బ్రిటిష్ ఇండియాలో తొలితరం వైద్యురాలు

రుక్మాబాయి రావత్ (నవంబర్ 22, 1864 – సెప్టెంబర్ 25, 1955) బ్రిటీష్ ఇండియాలో తొలి మహిళా వైద్యులలో ఒకరు. కాదంబినీ గంగూలీ, ఆనందీబాయి జోషిలు 1886లో వైద్యశాస్త్రంలో డిగ్రీ పొందిన తొలి భారతీయ మహిళలు కాగా కాదంబినీ గంగూలీ మాత్రం ప్రాక్టీసు చేపట్టింది. తద్వారా రుక్మాబాయి వైద్యవృత్తిని అవలంబించిన రెండవ మహిళగా పేరు పొందింది. చారిత్రాత్మకమైన "ఏజ్ ఆఫ్ కన్సెంట్ చట్టం 1891" ఏర్పడటానికి రుక్మాబాయి ముఖ్య కారణం. రుక్మాబాయి మహారాష్ట్రకు చెందిన ఒక వడ్రంగి కుటుంబంలో జనార్ధన్ పాండురంగ్, జయంతిబాయి దంపతులకు జన్మించింది. రుక్మా బాయికి ఎనిమిదేళ్ల వయసులో తండ్రి మరణించాడు. జయంతి బాయి తన ఆస్తినంతటిని రుక్మాబాయి పేరుమీదకు మార్పించింది. ఆమెకు 11 యేళ్ల వయసులో తల్లి ఆమెను 19 యేళ్ల దాదాజి భికాజీకి ఇచ్చి వివాహం జరిపించింది. జయంతి బాయి డా.సఖారాం అర్జున్ ను వివాహం చేసుకుంది. కానీ రుక్మాబాయి వారితో పాటు జీవిస్తూ ఫ్రీ మిషన్ చర్చ్ లైబ్రరీ పుస్తకాలను చదువుతూ విద్యను గడించింది. రుక్మాబాయి, ఆమె తల్లి ప్రార్థనా సమాజం, ఆర్య మహిళా సమాజం సభలకు వారం వారం హాజరయ్యే వారు. దాదాజి తల్లి మరణించిన తర్వాత అతడు తన మేనమామ వద్ద పెరిగాడు. అక్కడ వాతావరణం కారణంగా దాదాజీ సోమరి పోతుగా, దుర్మార్గుడిగా తయారయ్యాడు. రుక్మాబాయి తన 12వ యేట తన భర్త దాదాజీ వద్దకు వెళ్లడానికి తిరస్కరించింది. ఆమె పెంపుడు తండ్రి డా.సఖారాం అర్జున్ ఆమె నిర్ణయానికి మద్దతుగా నిలిచాడు. దానితో దాదాజీ కోర్టును ఆశ్రయించాడు. పేనీ, గిల్బర్ట్, సయానీ మొదలైన వకీళ్ల ద్వారా రుక్మాబాయి దాదాజీతో కలిసి జీవించక పోవడానికి కల కారణాలను కోర్టుకు తెలిపింది.



"వివాహ హక్కుల పూర్వస్థితి" ని కోరుతూ కోర్టులో దాదాజీ భికాజీ వేసిన భికాజి వర్సస్ రుక్మాబాయి కేసుపై 1885లో రాబర్ట్ హిల్ పిన్హే అనే న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ వివాహ హక్కులపై పూర్వపు ఇంగ్లీషు తీర్పులు అక్కడ వర్తించవని, అవి పరిణతి చెందిన వయోజనులకు మాత్రమే ఉద్దేశించినవని, ప్రస్తుత కేసులో రుక్మాబాయికి నిస్సహాయ స్థితిలో బాల్యంలో వివాహం అయ్యిందనీ, ఇటువంటి కేసులపై ఇంతకు ముందు హిందూ చట్టాలలో తీర్పు వెలువడ లేదని పేర్కొంటూ కేసును కొట్టివేశాడు. 1886లో ఈ కేసు పునర్విచారణకు వచ్చినప్పుడు జె.డి.ఇన్వెరారిటి, తెలాంగ్ మొదలైన లాయర్లు రుక్మాబాయి పక్షాన వాదించారు. ఈ కేసుపై సమాజంలో రుక్మాబాయిని సమర్థిస్తూ, వ్యతిరేకిస్తూ అనేక చర్చలు జరిగాయి. కొందరు హిందువులు చట్టం హిందూ ఆచార వ్యవహారాలను గౌరవించడం లేదని ఆందోళనకు దిగారు. పిన్హే తీర్పుపై నేటివ్ ఒపీనియన్, మరాఠా అనే పత్రికలు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తపరుస్తూ దాదాజీ పక్షాన నిలిచాయి. ఈ సమయంలోనే టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఒక భారతీయ మహిళ అనే కలం పేరుతో వరుసగా రుక్మాబాయి వ్రాసిన వ్యాసాలు ప్రజలలో కదలికను తెచ్చింది. ఈ కేసులో 1887, మార్చి 4వ తేదీన జస్టిస్ ఫరాన్ తీర్పు చెబుతూ రుక్మా బాయిని భర్తతో కలిసి ఉండాలని లేదా 6 నెలలు కారాగారంలో ఉండాలని ఆదేశించాడు. రుక్మాబాయి ధైర్యంగా ఈ తీర్పును అంగీకరించే కంటే గరిష్టంగా శిక్షను అనుభవించ డానికి సిద్ధంగా ఉన్నానని బదులు ఇచ్చింది. బాలగంగాధర్ తిలక్ తన "కేసరి" పత్రికలో రుక్మాబాయి తిరుగుబాటు ఇంగ్లీషు చదువుల ప్రభావమని పేర్కొన్నాడు. హిందూ మతం ప్రమాదంలో పడి పోయిందని వ్యాఖ్యానించాడు. మాక్స్ ముల్లర్ ఈ విషయంలో తన అభిప్రాయం చెప్తూ ఈ సమస్యకు న్యాయ పరమైన తీర్పులు సమాధానం కాజాలవని, రుక్మాబాయి విద్యాబుద్ధులే ఆమెను ఆమె కోరిన రీతిలో తీర్పు చెప్పే న్యాయాధి కారిగా మారుస్తుందని అభిప్రాయ పడ్డాడు. 1888లో దాదాజీతో 2000 రూపాయలు చెల్లించి తెగతెంపులు చేసుకునే విధంగా అంగీకారం కుదిరింది. ఆ తరువాత రుక్మాబాయి ఇంగ్లాండులో చదువు కోవడానికి బయలు దేరింది. కామా హాస్పెటల్‌కు చెందిన డా.ఎడిత్ పెచె రుక్మాబాయిని చదువు కోవడానికి ప్రోత్సహించాడు. కావలసిన ధనాన్ని సమకూర్చాడు. ఆమె 1889లో ఇంగ్లాండు వెళ్లి అక్కడి "లండన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ఫర్ వుమెన్"లో విద్యనభ్యసించింది. అక్కడ ఆమె చదువుకు పలువురు ఆర్థికంగా అండగా నిలిచారు. 1918లో ఆమె వుమెన్స్ మెడికల్ సర్వీస్‌లో చేరే అవకాశాన్ని తిరస్కరించి రాజ్‌కోట్ లోని స్టేట్ హాస్పిటల్ ఫర్ వుమెన్‌లో చేరింది. ఆమె ముఖ్య వైద్య అధికారిణిగా 35 సంవత్సరాలు పని చేసి బొంబాయిలో 1930లో పదవీ విరమణ చేసింది. తరువాత కూడా ఆమె సంఘ సంస్కరణలను కొనసాగించింది. "పరదా, దాని నిషేధానికి ఆవశ్యకత" అనే కరపత్రాన్ని ప్రచురించింది. 2016లో ఆమె జీవితచరిత్ర ఆధారంగా "రుక్మాబాయి భీమరావ్ రావత్" అనే మరాఠీ సినిమా వెలువడింది. అనంత్ మహదేవన్ ఆ సినిమా దర్శకుడు కాగా తనిషా చటర్జీ ముఖ్య భూమికను నిర్వహించింది.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# చరిత్ర మరచిన వీరనారి

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఝాన్సీ రాణి. 1857వ సంవత్సరం సిపాయిల తిరుగుబాటు ఒక చరిత్ర. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది ఝాన్సీ లక్ష్మీబాయి. బ్రిటిష్ పాలనకు లొంగక, వారికి తన రాజ్యం స్వాధీన పరచడానికి ససేమిరా ఇష్ట పడక, రాజ్య రక్షణ కోసం జరిగిన యుద్ధంలో ఝాన్సీ వీరోచిత పోరాటం, వీర మరణం గురించి అందరికీ తెలిసిందే. ఈ పోరాటంలో ఝాన్సీ లక్ష్మీబాయికి నమ్మిన బంటుగా, విశ్వాస పాత్రురాలిగా, ఆత్మార్పణం గావించిన ఒక వీరదళిత నారి గురించి చాలా మందికి తెలియదు. ఆమె ఝల్కారీబాయి... ఝల్కారీబాయి గురించి తెలుసుకోక పోవడం చరిత్రకు అన్యాయం జరిగినట్లే భావించాలి. ఉత్తర భారతదేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి లక్ష్మీ బాయి. 1857లో అలజడి రేగడంతో ఝాన్సీ పట్టణం విప్లవ కారులకు నిలయంగా మారింది. లక్ష్మీబాయి స్వచ్ఛంద సైన్యాన్ని సమీకరించడం ద్వారా ఆత్మరక్షణ బలోపేతం చేసింది. మహిళలను కూడా సైన్యంలో చేర్చుకుని వారికి ఆయుధ శిక్షణను ఇవ్వనారం భించింది. ఆమె దగ్గర సైన్యాధ్యక్షు లుగా ఉన్న వారంతా ఆమె యుద్ధం చేస్తున్న కారణానికి మద్దతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారే. సెప్టెంబరు, అక్టోబరు 1857 లో ఆమె ప్రక్క రాజ్యాలైన దతియా, ఓర్చా రాజ్యాల నుంచి దాడిని విజయవంతంగా ఎదుర్కొన గలిగింది. హిందువులకు ఆవు పవిత్రం, ముస్లింలకు, పంది అసహ్యం. కానీ ఆంగ్లేయులు వాడే తూటాలకు ఆవు కొవ్వును, పంది కొవ్వును వాడేవారు. అది సహించలేని సిపాయిలలో తిరుగుబాటు మొదలయ్యింది. ఇది గ్రహించిన ఆంగ్లేయులు హిందువులను, ముస్లింలను అనేక ఇబ్బందులకు గురిచేసారు. అది సహించలేని సిపాయిలు ఆంగ్లేయులపై తిరుగు బాటు చేయాలని సంకల్పించు కున్నారు. రాజ్యాన్ని ఆంగ్లేయులు ఆక్రమించుకోగా పారిపోయిన ఝాన్సీలక్ష్మీబాయి తాంత్యాతోపే మొదలైన తిరుగుబాటు దార్లతో చేయి కలిపి ఢిల్లీ, కాన్పూరు, ఔధ్ , ఝాన్సీతోపాటు అన్నీ ప్రాంతాలలో ఒకేసారి తిరుగుబాటు చేయాలని నిర్ణయించు కున్నారు. కానీ బ్రిటీష్ వారు పెట్టిన బాధలకు ఓర్వలేని మంగల్ పాండే అనే భారతసిపాయి తిరుగుబాటు చేయడంపై ఆంగ్లేయులు అప్రమత్తమై ఝాన్సీ రాణిని నిర్బంధించి ఝాన్సి రాజ్యాన్ని కైవసం చేసుకున్నారు. ఇది భారత చరిత్రలో మొదటి స్వాతంత్ర్య సంగ్రామం. భారత నారీ క్షేత్రంలో మచ్చుతునక ఝాన్సీ లక్ష్మీబాయి. అయితే ఈ సమరంలో ఝల్కారీబాయి అనే వీరనారి పాత్ర మరువ లేనిది. ఝల్కారీబాయి (నవంబరు 22, 1830 %-% 1858) భారతీయ మహిళా సైనికురాలు. 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఝాన్సీ యుద్ధంలో ప్రముఖ పాత్ర పోషించింది. ఆమె ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలోని మహిళా విభాగంలో సైనికురాలు. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో సిపాయి తిరుగుబాటుగా, 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా ప్రసిద్ధి గాంచిన 1857-58 నాటి వీరోచిత పోరాట ఘట్టంలో ఝాన్సీరాణి లక్ష్మీబాయికి ప్రతిరూపంగా కీలక భూమికను పోషించిన ఘనత దళిత బహుజన భూమిపుత్రిక ఝల్కారిబాయికే దక్కుతుంది. బుందేల్‌ఖండ్ ప్రాం తంలో ప్రజలు పాడుకునే జానపద బాణీల్లో ఝాన్సీలక్ష్మీబాయి సరసన ఝల్కారిబాయి సాహసాలను పాటల రూపంలో నేటికీ గుర్తు చేసుకోవడం విశేషం. ఝాన్సీ సమీపంలోని భోజ్‌లా గ్రామంలో కోరీ కులానికి చెందిన సదోవర్ సింగ్, జమునాదేవి దంపతులకు నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబంలో 1830 నవంబర్ 22న జన్మించిన ఝల్కారిబాయి వీరనారిగా ఎదిగి, నేడు దళిత బహుజనుల ఆత్మగౌరవ పతాకగా మారింది. చిన్న వయసులోనే తల్లి మరణించడంతో తండ్రి పెంపకంలో గుర్రపుస్వారీ, కత్తిసాము వంటి యుద్ధ విద్యలు నేర్చుకుంది. అడవిలో పశువులను మేపుతున్న ఝల్కారిపై దాడి చేసిన చిరుత పులిని కేవలం చేతికర్రతో చాకచక్యంగా హతమార్చిన ఘటన సంచలనం రేపింది. ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలో ఆయుధ విభాగంలో పనిచేస్తున్న పూరణ్ సింగ్‌ను వివాహం చేసుకున్న ఝల్కారిబాయి, తదనంతర కాలంలో లక్ష్మీబాయికి సన్నిహితమై సైన్యంలో చేరి 'దుర్గావాహిని' మహిళా సాయుధ దళానికి నాయకత్వం వహించింది. సిపాయి తిరుగుబాటు సందర్భంగా శత్రుసేనలతో జరిగిన యుద్ధంలో ప్రముఖ పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. 1858 ఏప్రిల్ 3న బ్రిటిష్ జనరల్ హగ్ రోజ్ నాయకత్వంలో బ్రిటిష్ సేనలు ఝాన్సీ రాజ్యాన్ని చుట్టు ముట్టాయి. ఆ దాడి నుంచి లక్ష్మీబాయి సురక్షితంగా తప్పిం చుకుని కల్పి ప్రాంతంలో పోరాడుతున్న తిరుగుబాటు నాయకులను కలుసు కోవడానికి అనువుగా, ఝల్కారీబాయి తానే ఝాన్సీ లక్ష్మీబాయినంటూ కోట ముందు ప్రత్యక్షమై బ్రిటిష్ సేనలను ముప్పుతిప్పలు పెట్టింది. ఆ దాడిలో ఝాన్సీలక్ష్మీబాయి రూపంలో బందీగా పట్టుబడ్డ ఝల్కారిబాయిని గుర్తుపట్టిన బ్రిటిష్ సేనలు, తదనంతర కాలంలో ఆమెను విడిచిపెట్టారా లేదా చంపేశారా అన్నది చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. 1858 జూన్ 17,లో రెండో రోజు యుద్ధములో రాణి మరణించింది. ఈ ఝల్కారిబాయి సాహసంతో స్ఫూర్తి పొందిన దళిత బహుజన రాజకీయ పార్టీల కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఝల్కారిబాయి జీవితాన్ని, పోరాట ఘట్టాలను నాటకాలు, కథలుగా మలచి ఊరూరా ప్రచారం చేయడం జరిగింది. భారత ప్రభుత్వం, ఆమె జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేయడం గమనార్హం.



# సంగీత సరస్వతి బాల మురళీ

ప్రపంచ ప్రజల భాష సంగీతం. మనసును కదిలించేది, మనిషిలో చైతన్యాన్ని రగిలించేది సంగీతం. శిశుర్వేత్తి... పశుర్వేత్తి... వేత్తిగాన రసఃఫణిః అని సంగీత ప్రాధాన్యత గురించి చెప్పారు. అవధు లెరుగనిది, ఎల్లలు ఒల్లనిది, భాషాభేదాలు లేనిది. ప్రాంతీయతలు తెలియనిది సంగీతం ఒక్కటే. కర్నాటక సంగీతం అనగానే వెంటనే స్ఫురణకు వచ్చే పేరు మంగళంపల్లి బాల మురళీకృష్ణ. సంగీతాన్ని ఔపోసన పట్టిన మహాను భావుడు బాలమురళి. కీర్తనలు, ఎంకి పాటలు, తత్వాలు, లలిత గీతాలు, భక్తి గీతాలు%ౌ% ఆయన పాడింది పాట, ఆలపించింది రాగం అన్నట్లుగా ఉంటుంది. వేలాది కాసెట్లు, రికార్డు విడుదల చేశారు. బాలమురళీ కేవలం గాయకుడే కాదు, వాగ్గేయకారుడు కూడా. 72 మేళ కర్తల్లో కీర్తనలు రచించిన వాగ్గేయకారుడు ఆయన. లవంగి, త్రిశక్తి, మహతి లాంటి పెక్కు రాగాలు సృష్టించిన సంగీత సరస్వతి. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాల మురళీకృష్ణ.

మంగళంపల్లి బాలమురళీకృష్ణ (జూలై 6, 1930 – నవంబర్ 22, 2016) కర్ణాటక సంగీత గాయకుడు, వయొలిన్ విద్వాంసుడు, వాగ్గేయ కారుడు, సినీ సంగీత దర్శకుడు, నటుడు గాయకుడు. 8 సంవత్సరాల అతి చిన్న వయసులోనే కచేరీ చేయడం ద్వారా బాలమేధావి అనిపించు కున్నారు. 1939నుంచీ అతను ప్రొఫెషనల్ కచేరీలు చేశారు. వయోలిన్, మృదంగం, కంజీరా లాంటి వాయిద్యాలన్నీ బాగా వాయించగలరు . భక్తప్రహ్లాద సినిమాలో నారదుడిగా, సందెని సింధూరం అనే మలయాళం సినిమాలో నటించారు. పలు చిత్రాలకు సంగీతాన్ని అందించారు. ప్రపంచ స్థాయిలో చేవెలియర్ అఫ్ ఆర్డర్ అఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ గౌరవాన్ని ఫ్రాన్స్ ప్రభుత్వం నుండి అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 25 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. మంగళంపల్లి బాలమురళీకృష్ణ 1930, జూలై 6న మద్రాసు రాష్ట్రం లోని, తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకా శంకర గుప్తంలో పట్టాభి రామయ్య, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించారు. తండ్రి స్వగ్రామం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం. పుట్టిన 15వ రోజునే తల్లి సూర్యకాంతం మరణిం చడంతో అమ్మమ్మగారి ఊరు అయిన గుడిమెళ్ళంకలో తండ్రి ఆలనాపాలనలో పెరిగాడు. చిన్నతనంలోనే అతనిలోని సంగీత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించారు. కొచ్చర్లకోట రామరాజు ఆయన మొదటి గురువు. తరువాత తమిళనాడులో పక్షితీర్థానికి చెందిన సుబ్రహ్మణం అయ్యర్ దగ్గర కొన్నాళ్ళు శిష్యరికం చేసి, మళ్ళీ పెద్దకల్లేపల్లికి వచ్చి సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రి వద్ద చేరాడు. తదనంతరం ఆయన శిష్యుడైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గర ఉన్నత స్థాయి సంగీతం నేర్చుకుని విజయవాడలో స్థిరపడ్డారు. ఆయన ప్రముఖ సంగీత కారుడు, వేణువు, వయోలిన్, వీణ విద్వాంసుడు. వయోలిన్ టీచర్ గా శంకర గుప్తంలో సంగీత తరగతులు నిర్వహించేవారు. 1938 జూలైలో ఎనిమిదేళ్ళ ప్రాయంలో విజయ వాడలో తన గురువు పారుపల్లి రామకృష్ణయ్య, ఆయన గురువు సుసర్ల దక్షిణామూర్తి పేరున ఏర్పాటు చేసిన సద్గురు ఆరాధ నోత్సవాల సందర్భంగా మొట్ట మొదటి సారిగా కచేరి చేశారు. ఇదే కార్యక్రమంలో అతని గానానికి ముగ్ధుడైన హరికథ విద్వాంసుడు ముసునూరి సత్యనారాయణ ఆయన పేరు మురళీకృష్ణకు ముందు బాల అని చేర్చి బాలమురళీకృష్ణ అని పిలిచారు. తన చిన్నప్పుడు గురువు పారుపల్లి రామక్రిష్ణయ్య వెంట తమిళనాడు అంతా తిరిగారు.

# ప్రాచీన శివాలయానికి మట్టి రహదారి పనులకు శ్రీకారం చుట్టిన నేతలు



బివెల్దండ నవంబర్ 21 (వుద యం ప్రతినిధి )మండల కేంద్రంలో గుట్ట పై వెలసిన ప్రాచీన పురాతన శివాలయానికి వెళ్లేందుకు మట్టి రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ సొంత డబ్బులతో నిర్మాణం చేపట్టే రోడ్డు పనులను గురువారం మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి తో కలిసి ప్రారంభించారు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం పూర్వికులు భక్తిశ్రద్ధలతో కొలిచేవారు వరుణ దేవుడు కరుణించాలంటే ఆ గుట్టపైనే వరద పాశం పోసి శివాలయాన్ని జలదిబ్బందం చేసేవారు శివుడు కరుణించి వెనువెంటనే వర్షం కురిసేది అయితే కాలక్రమమైన

బి రహదారి కనుమరుగై భక్తులు దేవాలయానికి వెళ్లేందుకు భక్తులు బి ఇబ్బందులు పడుతున్నారని తన బిదృష్టికి తీసుకురావడంతో భక్తుల సౌకర్యార్థం వెంకటయ్య గౌడ్ వెంటనే పనులు చేపట్టాలని నిర్ణయించుకున్నారు దీంతో గ్రామస్తులు భక్తులు మహిళలు హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, మసిగుండ్ల వెంకటేష్.,వెంకట్ రెడ్డి, అల్వాల్ రెడ్డి ,గుద్దటి కిష్టాల్. పురుషోత్త%శీ%చారి, మారేపెల్లి శ్రీను, కొత్తపేట శేఖర్, దాసరి మహేష్, బాదేపెల్లి రామకృష్ణ, ఉడుత పరమేష్, డేవిడ్, మట్ట శేఖర్, మట్ట శ్రీను, అన్యపు రామస్వామి, తుంగ శ్రీను, వద్దే రామస్వామి, పుట్ట శివ, విక్రమ్, గంగపురం శేఖర్, భరత్, పాల్గొనడం జరిగింది

# మెడికవర్ హాస్పిటల్స్ లో నూతన పద్ధతి ద్వారా రాసిక్ సర్జరీ.!



హనుమకొండ, నవంబర్ 21(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ నగరంలోనిమెడికవర్ హాస్పిటల్స్ లో నూతన పద్ధతి ద్వారా రాసిక్ సర్జరీ చేసినట్లు కార్డియో తొరాసిక్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృజన్ తెలిపారు.

మెడికవర్ హాస్పిటల్స్ లో గురువారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ...పేషెంట్ కలీంఖాన్ వయసు53 భూపాలపల్లి జిల్లాకు చెందిన వారికివీడియో సహాయకతో రాసిక్ సర్జరీ(వి ఏ ఎస్ టి) చాతి ప్రత్యక్షంగా ఊపిరితిత్తులు, ఫ్లూరా చాతి కుహరాన్ని కప్పి ఉంచే పొరను, ప్రభావితం చేసే వివిధ పరిస్థితులను నిర్ధారించడానికి, చికిత్స చేయడానికి ఉపయోగించే అతి తక్కువ ఇన్వాసివ్ సర్జికల్ టెక్నిక్,( వి ఏ టి ఎస్) ఛాతిలో చిన్న కోతలు చేయడం, పెద్ద కోతలు, పక్క టెముకల వ్యాప్తి అవసరం లేకుండా శాస్త్ర చికిత్స విధానాలను నిర్వహించడానికి ప్రత్యేకమైన కెమెరా, పరికరాలను ఉపయోగించడంతో అనేక ప్రయోజనాలను అందిస్తుందని ఆయన తెలిపారు.వీటిలో నొప్పి తగ్గడం, తక్కువ ఆసుపత్రిలో ఉండడం, వేగంగా కోలుకునే సమయాలు ఉన్నాయి. ఈ సమగ్ర గైడ్ (వి ఏ టి ఎస్) ప్రక్రియ యొక్క లోతైన అన్వేషణను అందిస్తుంది. ఈ కార్యక్రమంలోకార్డియో తోరాసిక్ వాసిక్లర్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృజన్,ఇంటర్నేషనల్ పల్మానాలజిస్ట్ డాక్టర్ పూర్ణచందర్, సెంటర్ హెడ్ సమ్రత,మార్కెటింగ్ ఏజీఎం హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతోనే మెరుగైన జీవితం







ధర్మసాగర్ వుదయం ప్రతినిధి2024 గురువారం 21 ధర్మసాగర్ మండల స్థాయి చెకుముకి సంబరాలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎంపీడీవో అనిల్ కుమార్ విచ్చేసారు. ధర్మసాగర్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి పాఠశాల స్థాయిలో మొదటగా నిలిచిన 69 మంది విద్యార్థులు వారి గైడ్ టీచర్లతో హాజరయ్యారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ జీవపరిణామ సిద్ధాంత ప్రచారోద్యమం పోస్టర్ను ఆవిష్కరించారు .వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న శక్తులను బయటకు తీసేలా ఉపయోగపడతాయని, ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల రోజువారి సమస్యల పరిష్కారానికి సానుకూల దృక్పథం కలుగుతుందని అన్నారు. పోటీలలో జయ అపజయాలను సమాన స్థాయిలో తీసుకొని అంది వచ్చే ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని ప్రగతి పదంలో నడవాలని అన్నారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి హేతువాద దృక్పథాన్ని అలవర్చుకొని, సైన్స్ పద్ధతిలో జీవించాలని అన్నారు. ఈ ప్రతిభ పోటీలలో ప్రభుత్వ పాఠశాల విభాగంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మలక్పల్లి విద్యార్థులు, శ్రీజ, దీక్షిత సాయి ,వర్షిత్ మరియు ప్రైవేట్ పాఠశాల విభాగంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వెంకట్ ,సూర్య హరీష్ ,హితేష్. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో కేజీబీవీ ధర్మసాగర్ విద్యార్థులు, శ్రీరంగర్షణ సాహితీ, అభిజ్ఞ విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు .ఈ చెకుముకి సంబరాలు ఉపాధ్యాయులు కవిత, సురేష్లు సమన్వయం చేశారు.

# గాంధీ భవన్ లో జుక్కల్ ఎమ్మెల్యే పై ఫిర్యాదు.



జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..

(వుదయం ప్రతినిది)జుక్కల్ నియోజకవర్గం. గాంధీభవన్లో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు పై జుక్కల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫిర్యాదు చేశారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను పట్టించుకోవడంలేదని నియోజకవర్గంలోని ఎనిమిది మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు హైదరాబాద్లో గాంధీభవన్ కి వెళ్లి టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్కు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారికి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను కాకుండా టిఆర్ఎస్ బిజెపి వాళ్లను వెంటేసుకుని తిరుగుతున్నాడని మమ్మల్ని పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి మేము గెలిపిస్తే ఆయన నామినేటెడ్ పదవులువేరే వారికి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సౌదాగర్ అరవింద్, కమల్ సెట్, వినోద్, సంగమేశ్వర, జయ ప్రదీప్, అన్ని మండలాల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్న భావు సాటే క్రాంతి సేన రాష్ట్ర అధ్యక్షులు ఉత్తం బాలే రావు పరామర్శ

## మాజీ జడ్పీటీసీ ఉత్తం భలే రావు తానూర్



నిర్మల్ జిల్లా భైంసా నవంబర్ 21 వుదయం విలేఖరి మండలంలోని భైంసా పట్టణంలో ఇటీవల హార్ట్ సర్జరీ ఇంటికి వచ్చిన భైంసా. లోని ఆటోనగర్ లో లైన్మెన్ బన్సోడే పండ్లీక్ గారిని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ ఉత్తం భలే రావు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలింకర్ గంగాధర్ సినిమా డైరెక్టర్ కొత్తూరు శంకర్, గైక్వాడ్ సాయినాథ్ తది తరులు పాల్గొన్నారు

# టీఎస్ యూటీఎఫ్ తాండూరు మండల కమిటీ ఎన్నిక



బెల్లంపల్లి, నవంబరు21 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తాండూర్ మండల కమిటీని బుధవారం బెల్లంపల్లి పట్టణంలో సిఎస్ఐ పాఠశాలలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా వేణు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా దేవదాస్, (చౌటపల్లి పాఠశాల), ఉపాధ్యక్షుడిగా కఘుపతి (అశోక్ నగర్ పాఠశాల), ఉపాధ్యక్షుడిగా నాగ చంద్రిక (ఎంజేపీ పాఠశాల), ప్రధాన కార్యదర్శిగా జి సంపత్ (బెజ్జల పాఠశాల), కోశాధికారిగా ఎస్ శ్రీనివాస్ (చౌటపల్లి పాఠశాల), కార్యదర్శులుగా జె అశోక్ (తంగళ్లపల్లి పాఠశాల) ఎస్ కళావతి (కేజీబీవీ పాఠశాల ) సి హెచ్ రాజేష్ (తాండూర్ పాఠశాల) పి మల్లేష్ (ఎంజేపీ పాఠశాల) ఆడిట్ కమిటీ కన్వీనర్ శిరీష్ కుమార్,డి పద్మ, మహిళ కమిటీ కన్వీనర్ ఎన్ స్వప్న (కొత్తపల్లి పాఠశాల), సాంస్కృతిక కమిటీ కన్వీనర్ మనీషా (కేజీబీవీ పాటశాల) వోట్ కన్వీనర్ ఎం లింగయ్య, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ చంద్రశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కమిటీ 2024 %-% 2025 సంవత్సరానికి గాను పనిచేస్తుందని వివరించారు.

# బెల్లంపల్లి ఏరియాలో జియం సెక్యూరిటీ పర్యటన



బెల్లంపల్లి, నవంబరు21 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి ఏరియా లో జీఎం సెక్యూరిటీ చందా లక్ష్మినారాయణ పర్యటించారు. మొదటిసారిగా ఏరియాకు వచ్చిన సందర్భంగా బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ అధికారులతో కలిసి ఆయనను సన్మానించారు. అనంతరం ఆయన మూతబడిన ఎంవికె 3 మైన్, డోర్లి1, డోర్లి2, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్, ఖైరగుర ఓసి ని సందర్శించారు. సి సి కెమెరాల ఏర్పాటు, పనితీరును పర్వేక్షించారు. ఏరియా స్టోర్ వద్ద స్క్రాప్ డంప్ యార్డు ను చూశారు. ఏరియా లో సెక్యూరిటీ పై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఉమాకాంత్, ఏరియా ఇంజినీర్ భీంరావు జాడే, డిజియం (స్టోర్స్) శ్రీనివాస్ రావు, డిజియం (వర్క్ షాప్) కృష్ణమూర్తి, ఎస్ ఈ (సివిల్) మదీనా భాషా, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, జూనియర్ ఇన్స్పెక్టర్ లు రాజమౌళి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం దశలోనే విద్యార్థులు మూఢనమ్మకాలు వీడాలి,

## సి ఐ రేణుక రెడ్డి ,



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ రేణుక రెడ్డి

అందోల్ ,నవంబర్21(వుదయం ప్రతినిధి): బాల్యం దశలోది విద్యార్థులు మూఢనమ్మకాలు వీడాలని సిఐ రేణుక రెడ్డి, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మెదక్ జిల్లా అల్లాదుర్గం లో ఎస్సై ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సీఐ రేణుక రెడ్డి , ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు.ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం శ్రీలత, సౌమ్య, స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, హెడ్ కానిస్టేబుల్ సికందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# దివ్యాంగులు నిరుత్సాహ పడొద్దు,

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

## దివ్యాంగులతో కలిసి క్రీడల్లో పాల్గొన్న కలెక్టర్,



నాగర్ కర్నూల్ నవంబర్ 21(వుదయం ప్రతినిధి)ఉత్సాహంగా విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలు, షార్ట్ పుట్ క్రీడా పోటీలో పాల్గొన్న కలెక్టర్,ప్రస్తుత కాలంలో దివ్యాంగులమని నిరుత్సాహపడొద్దని, వికలత్వం అనేది శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి దివ్యాంగుల క్రీడలను ప్రారంభించారు. డీడబ్ల్యూవో రాజేశ్వరి, సంబంధిత అధికారులు దివ్యాంగులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రై సైకిల్ పరుగు, చేస్, క్యారమ్, షార్ట్ ఫూట్ ఆటల పోటీలు నిర్వహించగా కలెక్టర్ దివ్యాంగులను ఉత్సాహపరిచేందుకు షార్ట్ పుట్ క్రీడా పోటీల్లో కలెక్టర్ సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... దివ్యాంగులు ఇతరులకు ఏవిధంగా కూడా తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతీ ఏడాది డిసెంబర్ మూడో తేదీన జరుపుకుంటారు. ఈ ఏడాది కూడా దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిందనీ,. ప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధపడతారని, లక్ష్య సాధనలో అది వైకల్యం మాత్రమే తప్ప అసాధ్యమైనది కాదని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల పట్టుదల, ఆత్మస్థైర్యాన్ని సాధారణ ప్రజలు సైతం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. దివ్యాంగుల మెరుగైన జీవనానికి ఎంతో కీలకం అయిన విద్యా, ఉపాధి, ఆరోగ్యం, సంరక్షణ, సాంకేతికరంగాల్లో వారికి అవకాశాలు ఉండాలని . తద్వారా దివ్యాంగుల సాధికారతకు శ్రీకారం చుట్టాలని తెలిపినారు . క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు, పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3 న జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు సుభాషిని, జిల్లా దివ్యాంగుల సంఘం సభ్యులు, దివ్యాంగులైన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు .

# గంజాయి, డ్రగ్స్ నియంత్రణ పై అవగాహన



లక్షెట్టిపేటనవంబర్ 21 :( వుదయం ప్రతినిధి):- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి ) ఆదేశాల మేరకు లక్షెట్టిపెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేజీబీవీ నందు విద్యార్థులకు, మహిళ సిబ్బందికి పిల్లల పై జరుగుతున్న లైంగిక నేరాలు,గంజాయి,డ్రగ్స్ మీద, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్, జిల్లా షి టీమ్ ,చైల్డ్ లైన్ , సఖి సెంటర్ భరోసా సిబ్బంది గురించి వివరించారు.

ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.... పోలీస్ కమిషనరేట్, పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళలు, పిల్లల రక్షణ, భద్రత, షీ టీమ్స్, భరోసా సెంటర్ పనిచేస్తున్నాయని తెలిపారు. ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ / బాల్య వివాహాలు/ గంజాయి డ్రగ్స్/ ఆత్మహత్యలు/ వరకట్నం/చైల్డ్ లైన్/భరోసా సెంటర్/ నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలు, మహిళలను ఇబ్బందులకు గురి చేసే వారిపై చట్టపరంగా కఠినంగా శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు దగ్గరై సేవలు అందిస్తున్నామని ఏదైనా సమస్య ఉంటే డయల్ 100 కు కాల్ చేయాలని, స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లైంగికంగా వేధించటం, వెంటపడటం ఇటువంటివి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లైంగికంగా వేధిస్తే ఎవరైనా భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కొత్త వారిని గుడ్డిగా నమ్మవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక దురాచారాల నిర్మూలన,కుటుంబ అనుబంధాలు, సైబర్ నేరాలపై, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ డయల్ 1930 పై, రామగుండం షి టీమ్ నంబర్ 6303923700 పై అవగాహన కల్పించారు. మహిళల గురించి ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్సెట్టిపేట్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ అంజి బాబు,మంచిర్యాల జిల్లా షి టీమ్ కానిస్టేబుల్ సతీష్ , భరోసా సెంటర్ సిబ్బంది విజయ ,పుష్పలత, చైల్డ్ లైన్ ఇందిరా, సఖి సెంటర్ సిబ్బంది రమ, స్పెషల్ ఆఫీసర్ కవిత ఉపాధ్యాయులు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుంది



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 21(వుదయం ప్రతినిధి) విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని మహాదేవపూర్ సీఐ రామచందర్ రావు అన్నారు గురువారం పలిమెల మండల లోని మొదేడు గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని పలిమెల ఎస్సై తమాషా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి సీఐ మహదేవపూర్ రామచందర్ రావు, సందర్శించి గ్రామ ప్రజలతో సీఐ మాట్లాడుతూ మీరు ఎంత కష్టపడినా పర్వాలేదు కానీ పిల్లల్ని బాగా చదివించాలని, పిల్లల్ని చదువుకు దూరం చేయొద్దని,అన్నారు సమాజంలో ఉన్నత చదువులతోనే గౌరవం లభిస్తుందని అన్నారు అలాగే సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలి అని, గ్రామ ప్రజలు ఎవరు కూడా చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకి పాల్పడవద్దని, చట్ట వ్యతిరేఖ పనులు చేసేవారికి సహకరించద్దని సూచించారు. అటవీ జంతువుల కోసం విద్యుత్ తీగలను అమర్చడం కానీ, వాటిని వేటాడటం కానీ చేయొద్దు అని, ఎవరైనా కొత్తగా, అనుమానాస్పదంగా కన్పించినట్లు అయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి అని తెలిపారు. ప్రజలు ఎవరు కూడా మావోయిస్టులకు సహకరించవద్దని, వారి సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. కొత్తవారు ఎవరు గ్రామంలోకి వచ్చిన పోలీసులకి సమాచారం అందించాలని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తోపాటు ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలకు టీవీ అందజేసిన ఎమ్మెల్యే

చొప్పదండి, ,నవంబర్21(వుదయం ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండలం అంతర్గం ప్రైమరీ స్కూల్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సొంత ఖర్చుతో టీవీ ప్రోజాక్టర్ ను విద్యార్థుల ఆన్లైన్ భోధన నిమిత్తం పాఠశాలకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, బోనగిరి నారాయణ, రాజిరెడ్డి, భూపెల్లి శ్రీనివాస్, నోముల శేఖర్ రెడ్డి, ఎంపిడిఓ రమాదేవి, ఎంఇఓ గాయత్రి, ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డి, సీడీపీవో మమత, విద్యార్థులు, గ్రామ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా విశాలాక్షి, లక్ష్మి ఎన్నిక.


విశాలాక్షి


లక్ష్మి


మంజుల

హైదరాబాద్,నవంబర్21(వుదయం ప్రతినిధి): కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల టిఎస్ యుటిఎఫ్ విభాగం నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా కె విశాలాక్షి (సంగారెడ్డి జిల్లా), ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ లక్ష్మి (యాదాద్రి భువనగిరి జిల్లా), కోశాధికారిగా ఎం మంజుల (మహబూబబాద్ జిల్లా)ఉపాధ్యక్షులుగా 1. జి గోపిలత, 2. మీనా, 3. హెచ్ సూర్య కిరణ్ ( URS ), 4. టి రేణుక, 5. పి రాజకుమారి,6. ఎం టీనా, 7. డి నారాయణమ్మ, 8. యు గంగామణి, 9. నాగరాణి, కార్యదర్శులుగా 1. జి సుమన చైతన్య, 2. చాడా శ్రీలత, 3. వై స్వరూప, 4. జి కిష్టయ్య( URS ), 5. రాజాబాయి, 6. జి సంధ్య, 7. డి సావిత్రి, 8. పి కుమార స్వామి ( URS ), 9. శోభారాణి మరో 45 మంది రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి అభినందనలు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై త్వరలో రాష్ట్రవ్యాపిత ఆందోళన

### –టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య
### –కూకట్ పల్లి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు



హైదరాబాద్,నవంబర్21(వుదయం ప్రతినిధి): జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ,జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక జర్నలిస్టుల సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్)అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. ట్రేడ్ యూనియన్ గా కార్మిక శాఖలో నమోదై ప్రభుత్వ గుర్తింపు పొందిన టీడబ్ల్యూజేఎఫ్ లో సభ్యులుగా చేరే జర్నలిస్టులకు సంఘం అన్ని అండగా ఉంటుందని అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, యూనియన్ లో చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందని, జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు త్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నద్ధమవ్వాలని, అదేవిధంగా రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఫెడరేషన్ లో సభ్యత్వం తీసుకుని తమ హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ఫెడరేషన్ బలంగా ఉందని, త్వరలో అన్ని నియోజకవర్గాల్లో మహాసభలు పూర్తి చేసి జిల్లా మహాసభను విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పద్మారెడ్డి, జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీది అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోల్ మాల్

### తూకంలో మోసం అయోమయంలో రైతులు..






,భద్రాచలం ,నవంబర్21(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని అటవీ ప్రాంతాలైన ఏజెన్సీ గ్రామాలలో పత్తి దళారులు అమాయకులైన ఆదివాసీలను నిలువు దోపిడీ చేస్తున్న వైనం.

భూతల్లిని నమ్ముకొని ఆరుగాలం కష్టపడి పంటపండించే రైతులకుఅధిక ధరలను ఆశ చూపి కాంటాల్లో మోసం చేస్తున్న దళారులు పత్తి బస్తాలు కాంటా వేసే సమయంలోరైతులు అనుకున్న విధంగా బస్తాలు బరువురాకపోవడంతో అనుమానం వచ్చిన రైతులు అవేబస్తాలను గ్రామంలోని స్థానిక వ్యాపారస్తుడి కాంటాపై బరువువేయగా వ్యాపారస్తుడి కాంటా పై 33 కిలోలు వచ్చిన పత్తిబస్తాలు వేరే కాంటా పై తూకం వేయగా 50 కిలోలువచ్చాయి. సుమారు 13 కిలోలు రిమోట్ కంట్రోల్‌తో మోసం చేస్తున్నాడని కనిపెట్టిన రైతులు సదరువ్యాపారస్తుడిని అతడికి సహకరించిన ముగ్గురి నీ గ్రామంలో నడిరోడ్డుపై దేహశుద్ధి చేశారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణకరువు అవ్వడంతో దళారులు ఆడిం దే ఆటగా పాడిందే పాటగా సాగుతుంది. మూడు పువ్వులు ఆరు కాయలుగాతమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. భద్రాచలం డివిజన్లో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే దళారుల నుండి మోసపోకుండా రైతులకు మేలు జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దొంగ కాటాలు పెట్టి పత్తిని కొనుగోలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలని రైతులుకో రుతున్నారు.

# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు,

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,



కల్వకుర్తి నవంబర్ 21 (వు దయం ప్రతినిధి) నియోజకవర్గంలోని వెల్దండ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, టాయిలెట్స్, ఆఫీస్, స్టాఫ్ రూమ్ లు తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించినారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి వారికి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. బీసీ బాలుర వసతి గృహాన్ని కలియతిరిగి అక్కడి పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. వంటగదిని పరిశీలించి పరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేస్తున్నదీ లేనిదీ ఆరా తీశారు. హాస్టల్ సంక్షేమ అధికారి వంటవారితో మాట్లాడి విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో నాణ్యత పాటిస్తున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పరిశుభ్ర వాతావరణంలో వండించి ఇవ్వాలని కలెక్టర్ ఈ సందర్భంగా హాస్టల్ సంక్షేమాధికారిని ఆదేశించారు.

మెనూ ప్రకారం ఆహారం అందించకపోతే తమకు తెలియజేయాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. బీసీ బాలుర వసతి గృహంలో ఉన్న 150 మంది విద్యార్థులు వినియోగించే మరుగుదొడ్లను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహంలో డ్రైనేజీ వ్యవస్థను నిర్వహణ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల గదుల్లో ఫ్యాన్లు, విద్యుత్ లైట్లు ఏమైనా రిపేరు ఉంటే తక్షణమే చేయించాలని, చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

కలెక్టర్ వెంట జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా అఫ్సర్ నాజిమ్ అలీ, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్, వార్డెన్ రామకృష్ణ తదితరులు వెంట ఉన్నారు.

# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి...

### : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



కుత్బుల్లాపూర్, నవంబర్ 21,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలలో నిర్మాణ దశలో, పెండింగ్ లో ఉన్న పనులపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ గాజుల రామారం సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ల లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, డిఈ శిరీష, ఏఈలు కళ్యాణ్, తిరుపతి ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చలించిచేయూతనిచ్చిన ప్రిన్సిపాల్.



భూపాలపల్లి వుదయం ప్రతినిధి . జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన దండ్రే రమేష్ కవిత దంపతుల చిన్న కూతురు మహాలక్ష్మి గత నెల అక్టోబర్ 27 నుండి రైన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ బంజారాహిల్స్ హైదరాబాదులో లివర్ సంబంధిత సమస్యకి చికిత్స పొందుతున్న విషయం అందరికీ విదితమే . కాగా నవంబర్ 2 తేదీన లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్ పూర్తవగా ,చిన్నారి కోలుకోకపోగా మరింత సమస్య జటిలం కావటంతో మరో రెండు సార్లు ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న చిట్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి తన పిల్లలు సహాయంతో టీచర్ల ద్వారా మొత్తం 71 వేల రూపాయలను పోగు చేయడం జరిగింది. ఈ మొత్తం రూపాయలను హైదరాబాద్ బంజారాహిల్స్ రైన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ కు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నేరుగా అందచేయడం జరిగింది. ఈ విషయమై తండ్రి దండ్రే రమేష్ తమ చిన్నారి మహాలక్ష్మి వైద్యం కొరకు ఇప్పటివరకు 30 లక్షల పైగా ఖర్చు అయిందని, రోజుకో సమస్య తీవ్రతరం అవుతుందని విలపిస్తుండగా, మీకు తోడుగా చిన్నారికి అండగా మేమున్నామంటూ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి వారికి భరోసా కల్పించి మనోధైర్యాన్ని, అందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు సంగి రవి, కన్నూరి రమేష్ , కొల్గురీ సదానందం, సుంకరపల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలు



రాయపర్తి నవంబర్ 21( వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజుల జెండా గద్దె వరకు చేరుకొని సింధూరం పసుపు కలర్ అయిన వారి యొక్క ముదిరాజుల జెండా ఎగరవేయడం జరిగింది.

ప్రపంచంలోని సముద్రాలైనా నదులైన,కుంటలు,చెరువులలో మత్స్యకారులకు హక్కు ఉంటుందని, తెలియపరుస్తూ అలాగే మత్స్యకార కుటుంబాలు అత్యంత దయనీయ స్థితిలో మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి. ప్రభుత్వం ముదిరాజులను మత్స్యకార వృత్తిలో ఉన్న వారిని ప్రోత్సహిస్తూ సబ్సిడీ పథకాలు అమలు చేసి అలాగే వారిని బీసీడీ నుంచి ఏలోకి మార్చి చదువుల పరంగాను రిజర్వేషన్ పరంగాను అన్యాయం జరుగుతుంది. కాబట్టి మత్స్యకారులకు కేంద్రంలో రాష్ట్రంలో సరైన నిధులు కేటాయించి వాళ్ళని అభివృద్ధి పథంలో నడిపించాలని, మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, బాడీ మెంబర్స్, సంఘం సభ్యులు చెవ్వ యాకయ్య కార్యదర్శి, సోడెం శ్రీనివాస్ డైరెక్టర్,సంఘం పెద్దమనిషి ముద్రబోయిన కుమారస్వామి, సంఘం మాజీ పెద్దమనుషులుముద్రబోయినసుధాకర్,సోడపుప్పలయ్య, సంఘం సభ్యులు నరసయ్య,ఉప్పలయ్య, యాకయ్య, బిక్షపతి, సోడెపు ఎల్లేశం సోడుపు యాకయ్య, సోడెపు రాజు. తదితరులు పాల్గొన్నారు

# వడ్ల కొనుగోలు సజావుగా జరగాలి తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి



జన్నారం, నవంబర్ 21(వుదయం విలేకరి) వడ్ల కొనుగోలును సజావుగా జరిగేలా చూడాలని జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఆదేశించారు. గురువారం సాయంత్రం జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అగ్రికల్చర్, ఐకెపి అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో వడ్ల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని,సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సంగీత, ఏపీఎం బుచ్చయ్య,ఏఈఓ త్రిసంధ్య పాల్గొన్నారు.

# తుడుందెబ్బ జిల్లా కార్యదర్శిగా ధర్మ పటేల్




జన్నారం,నవంబర్ 21(వుదయం విలేఖరి) మండలంలోని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల నాయకులు ఉర్వేత ధర్మ పటేల్ ను జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఉట్నూర్ లో జరిగిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కమిటి సమవేశంలో ఆయనను జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించిన తుడుం దెబ్బ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసి,గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వివరించారు.

## రఘునాథపురం వెంకటేశ్వర స్వామి వారిని సతీ సమేతంగా దర్శించుకున్న దేవస్థానం ట్రస్ట్ సభ్యులు డాక్టర్ చింతకింది కృష్ణమూర్తి దంపతులు.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 21 వుదయం ప్రతినిధి : రాజపేట మండలం రఘునాథపురం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత నుండి అతి చెరువులోనున్న కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారిని గురువారం హైదరాబాద్ వాసులు దేవస్థానం ట్రస్ట్ సభ్యులు డాక్టర్ చింతకింది కృష్ణమూర్తి విజయలక్ష్మి దంపతులు సతీసమేతంగా కార్తీక మాసం గురువారం పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకుని శ్రీ స్వామివారికి అమ్మవార్లకు సువర్ణ పుష్పార్చన అష్టోత్తర శతనామార్చనలు సహస్రనామార్చన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సౌమిత్రి రఘునాథచార్యులు దేవస్థానం ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కృష్ణమూర్తి విజయలక్ష్మి దంపతులను , శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



జన్నారం,నవంబర్ 21(వుదయం విలేకరి) మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని మంచిర్యాల జిల్లా కార్మిక శాఖ అధికారి రామ్మోహన్ సూచించారు. గురువారం సాయంత్రం జన్నారం పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో న్యాక్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని అయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలు,యువతులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుట్టు శిక్షణ కేంద్రం డైరెక్టర్ ముల్కల ప్రభాకర్,శిక్షణ పొందుతున్న మహిళలు,యువతులు ఉన్నారు.

# కొత్త డీఈఓ సమస్యలను అధిగమించగలరా?

- సమస్యల వలయంలో నూతన డీఈఓ
- విద్యా వ్యవస్థను కుదిపేసిన యూ బిట్ కాయిన్...
- ఉపాధ్యాయుల అనుమతి లేని విదేశీ పర్యటనలు...
- రాష్ట్రస్థాయిలో పదవ తరగతి ఫలితాలలో మొదటి స్థానం..



నిర్మల్, నవంబర్ 21 (వుదయం ప్రతినిధి):రాష్ట్రంలో సంచలనంగా మారిన యూ బిట్ వ్యవహారంతో, బుధవారం రామారావు జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. అనేక రకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న నిర్మల్ జిల్లా విద్యాశాఖలో కొత్త డీఈఓ ఏ మేరకు నెట్టుకు రాగలరు అనే సందేహాలు జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారాయి. రాష్ట్రంలో వరుసగా పదవ తరగతి ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న నిర్మల్ జిల్లా, విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన సార్లు జైలు ఊచలు లెక్కపెట్టడం అన్నది యూ బిట్ వ్యవహారంలో కనిపించింది. వందలాది మంది ఉపాధ్యాయులు యూ బిట్ కాయిన్ ల్లో చిక్కి, ఎప్పుడు తమ వంతు వస్తుందా అని భయం గుప్పెట్లో ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులను నడిసముద్రంలో వదిలేసిన ఉపాధ్యాయులు, కొత్త డీఈఓ రాకతో పరిస్థితులు మారుతాయా అన్నది ప్రజల ప్రశ్న.

**విద్యా వ్యవస్థను కుదిపేసిన యూ బిట్**

గత కొన్ని నెలలుగా, ప్రభుత్వ ఉపాధ్యాయుల యూ బిట్ కాయిన్ ల్లో ప్రమేయం అంశం చర్చనీయాంశం అయింది. ఎన్ని మంది పాల్గొన్నారు, ఎన్ని మంది జైలు ఊచలు లెక్కపెట్టారు, ఇంకా ఎన్ని మంది ఉపాధ్యాయులు జైలుకు వెళ్లాల్సి ఉంది అన్నది వివాదాస్పద అంశం. జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఈ కేసును సీరియస్ గా తీసుకుని, పలువురు ఉపాధ్యాయులను అరెస్ట్ చేశారు. ఈడీ చేతుల్లో ఉన్న ఈ కేసు, గత రెండు నెలలుగా సద్దుమణిగింది కానీ కొత్త డీఈఓ బాధ్యతలు తీసుకోవడంతో మళ్లీ తెరపైకి వచ్చింది. విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా యూ బిట్ కాయిన్ ల్లో పాత్రులైన ఉపాధ్యాయులపై కొత్త డీఈఓ ఎలా స్పందిస్తారు అన్నది చర్చనీయాంశం.

**విదేశీ పర్యటనల వ్యవహారం కొలిక్కి వచ్చేనా..?**

యూ బిట్ వ్యాపారంలో సంపాదించిన ఉపాధ్యాయులు మరియు ఇతర పని కోసం, కొందరు ఉపాధ్యాయులు విద్యాశాఖ అనుమతి లేకుండా విదేశీ పర్యటనలకు వెళ్లిన విషయం వెలుగులోకి వచ్చింది. అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి దీన్ని పట్టించుకోకపోవడంతో ఇదంతా జరిగిందని అనుమానం. కొత్త డీఈఓ అనుమతులు లేని విదేశీ పర్యటనలపై సమగ్ర విచారణ చేస్తారా అన్నది ప్రజల ప్రశ్న.

**లైవ్ లొకేషన్ పై దృష్టి సారించేనా?**

నాలుగు సంవత్సరాల క్రితం, అప్పటి జిల్లా కలెక్టర్ ముషరఫ్ అలీ ఫారూకి ఉపాధ్యాయులకు లైవ్ లొకేషన్ అమలయ్యేలా చర్యలు తీసుకున్నారు. తర్వాతి కలెక్టర్లు కూడా అదే సాంప్రదాయాన్ని కొనసాగించారు. కానీ ప్రస్తుతం జిల్లా కలెక్టర్ మరియు అప్పటి డీఈఓ రవీందర్ రెడ్డి లైవ్ లొకేషన్ పై సీరియస్ గా ఉండకపోవడంతో కొందరు ఉపాధ్యాయులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు.

కొత్త డీఈఓ రామారావు లైవ్ లొకేషన్ పై దృష్టిసారించి, ఉపాధ్యాయులు జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపేలా, విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేలా ఎలా చర్యలు తీసుకుంటారో చూడాలి.

# లగచర్ల వాసులను వెంటనే విడుదల చేయాలి

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య




పెద్దవంగర, నవంబర్ 21 (వుదయం ప్రతినిధి):లగచర్ల వాసులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫార్మా భూ సేకరణకు నిరాకరించిన వాళ్ళను పోలీసులతో బెదిరించాలని చూడడం సరికాదన్నారు. అర్ధరాత్రి పోలీసులతో ప్రభుత్వం దమనకాండ నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు? ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోకుండా ప్రభుత్వం భూసేకరణ చేపట్టడం దారుణం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన వ్యతిరేకి అని విమర్శించారు. కేటీఆర్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజనులతో కలిసి చేపట్టనున్న గిరిజన మహా ధర్నాను ప్రభుత్వ అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి పరిపాలన పై దృష్టి సారించకుండా, కేసీఆర్ ను తిట్టడమే ఎజెండాగా పెట్టుకున్నారని ఆరోపించారు. రైతులు ధాన్యం విక్రయం కోసం అవస్థలు పడుతున్నారని, రుణమాఫీ కాక, రైతు భరోసా లేక రైతాంగం చిన్నాభిన్నమైందని విమర్శించారు. లగచర్ల వాసులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, మండల యూత్ నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, దుంపల సమ్మయ్య, పసులేటి వెంకటరామయ్య, మాజీ సర్పంచ్లు ధరావత్ భీమా నాయక్, నునావత్ బాలు నాయక్, జాటోత్ హేమాని, మాజీ ఎంపీటీసీ జాటోత్ వెంకన్న, బానోత్ శ్రీను, జాటోత్ దుస్రు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట అయ్యప్ప ఆలయంలో 8వ రోజు మహా అన్నదానం.

## 24 వ మండల పూజలో మహా ఆన్నదాతలు శ్రీరామ్ ఈశ్వరయ్య, దొడ్డ రమేష్, తదితరులు.

నర్సంపేట పట్టణం శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానంలో దాతలుగా ఎనిమిదో రోజు వనమాల చంద్రప్రకాష్ కవిత పెళ్లిరోజు అమెరికా నివాసితులు శ్రీరామేశ్వరయ్య అల్లుడు కూతురు,

దొడ్డ రమేష్ రమాదేవి జన్మదిన సందర్భంగా పోలపెల్లి రాహుల్ రూప పెళ్లిరోజు, కీర్తిశేషులు తంగళ్ళపెల్లి సంపత్ కుమార్ తిరుమల దేవి దంపతుల కుమార్తె వైష్ణవి



జన్మదిన సందర్భం లు ఆలయం అర్చకులు పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో పడమట్లపై జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహానదం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, శ్రీరాం కిరణ్ బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, మల్యాల వినయ్ కుమార్ గుప్తా, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు శ్రీరాముల కార్తీక్, భరత్ స్వామి కాట రఘు స్వామి రాజేంద్రప్రసాద్ రెడ్డి స్వామి, బేతం అఖిల్ స్వామి ల తో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు దేవేష్ శర్మ, దేశి రాము, శ్రీధర్, మాలదార స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్,



వెల్దండ నవంబర్ 21 (వుదయం ప్రతినిధి ))మండల కేంద్రంలోని 2వ అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేసి అంగన్వాడి పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలను తప్పనిసరిగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. 3 సంవత్సరాలలోపు పిల్లలందరికీ బాలామృతంతో పాటు మంచి పౌష్టికాహారం అందజేసి వారి ఎదుగుదల ను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని సూచించారు. విద్యార్థుల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఇంకనూ ఏమైనా మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. బోధనా సిబ్బంది హాజరును, విద్యార్థులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి ఆరా తీశారు. పప్పు గుడ్లు బియ్యం నాణ్యతను పరిశీలించి, సకాలంలో సరుకులు అందేలా కాంట్రాక్టర్ కు ముందస్తు సమాచారం అందించి, విద్యార్థులకు అందించేందుకు సరైన సమయానికి నాణ్యమైన సరుకులు అందేలా చర్యలు చేపట్టాలని అంగన్వాడి సూపర్వైజర్ ను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్వాడికి వచ్చే విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, బాలింతలకు అంగన్వాడి కేంద్రంలోనే పాలు, ఉడకబెట్టిన గుడ్లను అందిస్తున్నారా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటికి సరుకులు అందచేయకూడదని, కేంద్రానికి వచ్చిన బాలింతలకు అంగన్వాడి కేంద్రంలోని అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో విద్యార్థుల బరువు, ఎత్తు వివరాలను సైతం అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంటా కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్, అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీమతి, అంగన్వాడీ టీచర్ మాసమ్మ తదితరులు ఉన్నారు. బి

# గ్రామపంచాయతీ విధులపై చర్చ

## శానిటేషన్, పన్ను వసూళ్లపై దృష్టి



పెద్దపల్లి జిల్లా: నవంబర్ 21(వుదయం) ప్రతినిధిబీ కాల్వ శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ ఆఫీసులో విలేకరుల సమావేశంలోజరిగిన పెద్దపల్లి జిల్లా పంచాయతీ ఆఫీసర్ వీర బుచ్చయ్య పలు కీలక సూచనలు అందించారు. రెగ్యులర్ శానిటేషన్ నిర్వహణ, డోర్ టు డోర్ వేస్ట్ సేకరణ, వర్మీ కంపోస్ట్ రైతులకు అందజేత, 100% పన్ను వసూళ్లపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటివరకు రూ. 3 కోట్లు వసూలు చేయగా, ఇంకా రూ. 4 కోట్లు వసూలు చేయాల్సి ఉందని వివరించారు.

జిల్లాలో 912 షాపులలో 450 పెండింగ్ షాపులను రెగ్యులర్ చేయడం, ప్రతి రెండు నెలలకు గ్రామసభ నిర్వహణ, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు, గ్రామాల్లో శానిటేషన్ పనులపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. సమావేశంలో ప్రత్యేక అధికారి ఎం.పి.ఓ గోవర్ధన్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. సిబ్బంది ఆరు నెలలుగా జీతాలు రాకపోవడం వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

# మానవత్వం" కు "మారుపేరు పగడాల సైదులు. "

## వైద్య ఖర్చులకు 15,000వేల రూపాయల సహాయం.

## తన సొంత వాహనంలో ఇంటికి చేర్చిన పగడాల సైదన్న .

తిరుమలగిరి సాగర్ నవంబర్ 21, (వుదయం ప్రతినిధి ) తిరుమలగిరి సాగర్ మండల ప్రధాన కేంద్రం లో సమాజ సేవకుడు పగడాల సైదులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. "మానవసేవే మాధవసేవ " అనే మాటలను పగడాల సైదులు, ఆయన సతీమణి పున్నమ్మ ,దంపతులు అక్షరాల నిజం చేస్తూ గ్రామము లో ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది వచ్చిన ఆసుపత్రి ఖర్చులు,మరియు శుభ, కార్యాలు, , మరియు అంతిమ దహన సంస్కారాలకు సైతం ఆయన సేవాగుణంతో ముందుకొచ్చి వారిని ఓదార్చి అక్కున చేర్చుకొని వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ కూరాకుల ముత్తయ్య కి ప్రమాదం జరగి కాలు విరగడంతో



ఆసుపత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న పగడాల సైదులు ఆసుపత్రికి వెళ్లి ఆసుపత్రి ఖర్చులకు 15వేల రూపాయలు సహాయం చేసి తన సొంత వాహనంలో గ్రామంకి చేర్చారు. గ్రామ ప్రజలు అంటే ఆయనకు ఎంత ప్రేమో అర్థం చేసుకోవచ్చు . ఆయన చేస్తున్న సేవలకు గ్రామ ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు. తిరుమలగిరి గ్రామ ప్రజలకు మరియు మండల వాసులకు నేను ఉన్నా అని భరోసా ఇస్తున్నారు.

# పాఠశాలకు 3 ఫ్యాన్ల విరాళం



పెద్దపల్లి జిల్లా: నవంబర్, 21, (వుదయం) ప్రతినిధిబీ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ముస్కు శ్రీనివాస్ అనే బ్యాంకు ఉద్యోగి 3 ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. గురువారం ఆయన ముస్కు సతీష్, ముస్కు మధుకర్, ముస్కు తిరుపతిలతో కలిసి ఈ ఫ్యాన్లు పాఠశాల నిర్వహణకు అందించారు. పాఠశాలకు ఫ్యాన్లు అవసరమన్న సమాచారంపై స్పందించి, తన బంధువుల సహకారంతో ఈ విరాళాన్ని అందించారు. ఫ్యాన్లు అందించినందుకు ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు...



కుత్బుల్లాపూర్, నవంబర్ 21,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ చౌరస్తాలో అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ తాను అసెంబ్లీ సమావేశాలలో ముదిరాజులను బిసి-డి నుంచి బిసి-ఏ లోకి మార్చాలనే ముఖ్యమైన డిమాండ్ ను ఇప్పటికే ప్రస్తావించడం జరిగిందని, రాబోయే రోజుల్లో కూడా ముదిరాజ్ ల అభివృద్ధి, అభ్యున్నతి కోసం తాను శాయశక్తుల కృషిచేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అడ్వకేట్ కమలాకర్, ఆటో బలరాం, నదీమ్ రాయ్, విజయ్ హరీష్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల స్వామి, సభ్యులు కోలా రవీందర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# వేళలు పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు



అలంపూర్ నవంబర్ 21 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాల గ్రామంలో ఉపాధ్యాయులు సమయాన్ని పాటించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఉపాధ్యాయులు వేళకు రాకపోవడంతో విద్యార్థులు సొంతంగా ప్రార్థన నిర్వహించుకుంటున్నారు.

ఏ ఉపాధ్యాయుడు లేకుండా ప్రార్థన చేస్తున్నటువంటి, విద్యార్థులను చూసిన తల్లిదండ్రులు ఆశ్చర్యపోయారు. కనీసం ఒక్క ఉపాధ్యాయుడైన సమయానికి వచ్చి విద్యార్థులకు ప్రేయర్ నిర్వహించుకుంటే ఎలా అని ప్రశ్నించారు.

ప్రభుత్వ పాఠశాలలు మంచిగా ఉంటాయని మా పిల్లలను చదువుకు పంపిస్తే, ఉపాధ్యాయులు ఇలా చేస్తే ఎట్లా అని వారు ప్రశ్నించారు. ఉపాధ్యాయులు తీరు పట్ల తల్లితండ్రులు మండిపడుతున్నారు. వెంటనే పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లితండ్రులు డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై ఎమ్ఈఓ రాములుని చరవాణి ద్వారా వివరణ కోరగా ఈ విషయం నిజమేనని ప్రార్థనకు పాఠశాల కు ఉపాధ్యాయులు లేటుగా హాజరయ్యారు. అందుకు ప్రధానోపాధ్యాయులు, టీచర్ కు మెమో ఇవ్వడం జరిగిందని తెలిపారు. వేళలు పాటించని వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు.

# గుడ్ లైఫ్ అద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



అలంపూర్ నవంబర్ 21 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజకవర్గం లోని అయిజ పట్టణంలో గురువారం అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం దగ్గర గుడ్ లైఫ్ సంస్థ సహకారంతో చైతన్య రూరల్ డెవలప్ మెంట్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామ్ గుంటి ప్రారంభించ్చారు. గత 25 సంవత్సరాల నుండి మురుకివాడలలో, పలు గ్రామాలలో బీదలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఉచిత శిబిరంలో జనరల్ చెకప్ తో పాటు కంటి పరీక్షలు, నిర్వహించి ఉచితంగా మందులు, కళ్ళద్దాలు అందజేస్తున్నారు. అనుభవస్తులైన గైనకాలజిస్టుల తో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.రాజేశ్వరి గైనకాలజిస్ట్, శ్వేత జనరల్ ఫిజిషియన్, కంటి డాక్టర్లు అంజి రెడ్డి, పవన్, ఆర్గనైజర్లు లుక్ జాన్సన్, యుగంధర్, జయన్న, రత్నాకర్, సుజిత్, భాస్కర్, మహేష్, అశోక్, అనిల్, సాలమాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారులు దినోత్సవం

## ప్రభుత్వం ముదిరాజ్ ల కు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్

సాగర్ నియోజకవర్గం నవంబర్ 21 (వుదయం ప్రతినిధి ) మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ 10వ సంవత్సరం వార్షికోత్సవం ను నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా పట్టణంలో మండల అధ్యక్షులు యలకాని వెంకటేశ్వర్లు ముదిరాజ్ టౌన్ అధ్యక్షులు పుట్టా దుర్గారావు ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ పాల్గొని జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ ముదిరాజ్ ల అభివృద్ధి, హక్కులు సాధించడం జాతి అభ్యున్నతి కోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఏర్పడి పది సంవత్సరాలు అయిన సందర్భంగా తెలంగాణముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ పిలుపు మేరకు దశాబ్ది ఉత్సవలలో భాగంగా ప్రపంచ మత్స్యకారులదినోత్సవం



నిర్వహించడం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంది అన్నారు మహాసభ ఏర్పాటు జరిగిన తరువాత గత పదేళ్ల లో మత్స్య రంగంలో గత ప్రభుత్వంని ఒప్పించి అనేక సంస్కరణ లు మత్స్య కారుల అభివృద్ధికి ముదిరాజ్ ల అభ్యున్నతి కొరకు కృషి చేయడం జరిగింది అన్నారు ప్రస్తుత ప్రభుత్వం అభయహస్తం క్రింద ముదిరాజ్ లకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు నెరవేర్చలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజవర్గ అధ్యక్షులు నాశబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ మాడుగుల పల్లి మండల అధ్యక్షులు తవిటి సైదులు ముదిరాజ్ ముదిరాజ్ ఐక్యత వేదిక నియోజకవర్గం అధ్యక్షులు లింగంపల్లి మంగయ్య ముదిరాజ్ నియోజకవర్గ నాయకులు లక్ష్మీనారాయణ ముదిరాజ్ ప్రణవ్ ముదిరాజ్ తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు

# చెకుముకి విజేతలు వీరే

## శాస్త్రీయ వైఖరిని అభివృద్ధి కై జనవిజ్ఞాన వేదిక అలుపెరుగని పోరాటం

## –జన విజ్ఞాన వేదిక కొత్త గూడ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య

కొత్తగూడ నవంబర్ 21(వుదయం ప్రతినిధి ): జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీ పరీక్షకు మొత్తం పది హై స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులు పోటీ పడగా అందులో రెసిడెన్సీయల్ విభాగం నుండి టి డబ్ల్యూ యు ఆర్ జె సి కొత్తగూడ గాంధీ నగర్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినిలు బి సౌమ్య,యం. శ్రీనవ్య, డి. హిందు లు అలాగే జిలా పరిషత్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి ఈ.భాను, వి. చరణ్ చంద్ర, ఏ. క్రిష్టు లు జిల్లా స్థాయికి సెలెక్ట్ కాబడినరాని జన విజ్ఞాన వేదిక కొత్త గూడ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య మరియు ప్రధాన కార్యదర్శి దూపటి సుధాకర్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా జెవివి అధ్యక్షులు డా "పులు సం సాంబయ్య మాట్లాడుతూ సమాజంలోని మూఢచారాలను రూపుమాపి, శాస్త్రీయ వైఖరిని అభివృద్ధి పరుచుట కొరకు జనవిజ్ఞాన వేదిక అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. అందుకోసమే విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, శాస్త్రీయ వైఖరి,నూతనత్వపు ఆలోచన, సృజనా త్మక శక్తులను వెలికి తీయడానికి ఈ చెకుముకి సంబురాలు ఎంతగానో దోహద పడుతాయాని



అన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా కొత్తగూడ యం ఈ ఓ గుమ్మడి లక్ష్మీనారాయణ, గంగారం యం ఈ ఓ ఆరోజు రమాదేవి, కొత్తగూడ ఎస్.ఐ. పి.కుశ కుమార్ , జిజేసి ప్రిన్సిపాల్ వెంకన్న, స్పోర్ట్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సారయ్య, గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి , బత్తులపల్లి ఎచ్ యం బి సరియా , జె వివి గౌరవ అధ్యక్షులు యస్ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి దూపటి సుధాకర్, చెకుముకి కన్వీనర్ రేగా పాపయ్య, కృష్ణ మోహన్, యం. హరినాథ్, పి. రామస్వామి , బి. లలిత, బి. రోజా తదితరులు పాల్గొన్నారు.

# గుంజేడు ముసలమ్మ జాతర లో బినామి వ్యాపారి పై చర్యలు తీసుకోవాలి.

## తుడుందెబ్బ డిమాండ్.

కొత్తగూడ నవంబర్ 21(వుదయం ప్రతినిధి ):మండలం లోని ఆదివాసీల ఆరాధ్య దైవం శ్రీ గుంజేడు ముసలమ్మ జాతర ప్రాంగణం లో బినామి పేరిట కిరాణం,కూల్ డ్రింక్ షాపు నడుపుతున్న నల్లెపు సాంబయ్య జాతర లో నాసి రకం సరుకులను అధిక ధరలకు అమ్మకాలు చేస్తూ ఇష్టా రాజ్య%శీ%గా అక్రమ ధరలకు అమ్మకాలకు పాల్పడుతూ జాతరకు వచ్చే భక్తులను దోపిడీ చేస్తున్నాడని అదే విధంగా అలాగే జాతరకు వచ్చే భక్తుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ జాతర యొక్క విశిష్టతను దెబ్బ తీస్తున్నాడని తక్షణమే ఇతని పై దేవదాయ అధికారులు చర్యలు తీసుకుంటూ ఇతని బినామీ దోపిడీని కట్టడి చేసి ఇతని పై క్రిమినల్ కేసు నమోదు చేసి జాతర ప్రాంగణం నుంచి సదరు వ్యక్తిని బయటకు పంపించి జాతర యొక్క ప్రతిష్టను కాపాడాలని లేని యెడల తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆదివాసీ హక్కుల పోరాట



సమితి,తుడుందెబ్బ మండల అధ్యక్షులు ఈక విజయ్ కుమార్ డిమాండ్ చేశారు కార్యక్రమం లో బూర్క పవన్,పులసం శివకృష్ణ,వట్టం కౌశిక్,బొల్లి సుశాంత్,బంగారి చరణ్ లు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతకు ప్రభుత్వం కృషి

## మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలి

## ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి

సంగెం ,నవంబర్21(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గిరిజన బాలుర వసతి గృహన్ని మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ సీత పళచోళ్ల తో పాటు వారి బృందం గురువారం సందర్శించారు. వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ సీత పళచోళ్ల తో పాటు వారి బృందానికి మండల సమైక్య నాయకులు స్వాగతం పలుకి పుష్పగుచ్ఛం అందించి శాల్వాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని శాంతి మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే మాట్లాడుతు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా వారి కుటుంబాలు అభివృద్ధి చెందడమేకాక సామాజికాభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని అన్నారు. ఉన్న వనరులను ఉపయోగించుకొని మహిళల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని అందుకు మహిళల భాగస్వామ్యం అవసరమని అన్నారు. సంగెం, గీసుకొండ మండలాలకు ఒకటి, ఆత్మకూర్, దామెర మండలాలకు ఒకటి మహిళా ఆర్థిక సాధికారిక సెంటర్ కావాలని





రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ భాబు ను ఆడిగిన వెంటనే ఆ శాఖా సీఈఓ సీత తో పాటు వారి టీం ను పంపి పరిశీలనకు రావడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ సీత పళచోళ్ల మాట్లాడుతూ మహిళలు ముందుకు వెళితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ తో పాటు ప్రభుత్వ పరంగా మహిళలకు అందిస్తున్న పథకాలను పట్ల మహిళలకు అవగాహన పెంచడంతోపాటు మార్కెటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తామని అన్నారు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి విజన్ చాలా బాగుందని పట్టుదలతో పని చేసే మంచి నాయకుడు ఉండడం ఈ ప్రాంత మహిళల అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ రాజకుమార్, ఏపీఎం కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, పరకాల అధికార ప్రతినిధి జనగం రమేష్, సీనియర్ నాయకులు కందగట్ల నరహరి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు, ప్రధాన కార్యదర్శి భాషిపాక సదయ్య, పాషా, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్డి గాండ్ల ప్రజలను బీసీలు గా గుర్తించవద్దు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 21(వుదయం ప్రతినిధి) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్డి గాండ్ల ప్రజలను బీసీలు గా గుర్తించవద్దని కాటారం డివిజన్ లోని బిసి కులసంఘాల నేతలు తెలంగాణ వెనుకబడిన తరగతుల డేడికేటెడ్ కమీషన్ ఛైర్మెన్ బూసాని వెంకటేశ్వర్లు కు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపు పెర్గోనే అంశంలో డేడికేటెడ్ కమీషన్ బహిరంగ విచారణ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో హన్మకొండ కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో అఖిల గాండ్ల సంక్షేమ సంఘం కాటారం డివిజన్ అధ్యక్షులు నిడిగొండ మైనర్ బాబు మాట్లాడుతూ రెడ్డి గాండ్ల కులస్తులకు గతంలో జారీ చేసిన తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు రద్దు చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారిని బీసీలు గా గుర్తించరాదని,మా ప్రాంతంలో ఉన్న అన్ని బిసి కులాలకు న్యాయం చేయాలని విన్నపించారు..ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు ఆత్మకూరి స్వామి,వెన్నంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ విధులు నిర్వహించాలి

## – పిఅండ్ఎల్ ఐ జి రమేష్


ఆదిలాబాద్ నవంబర్ 21 ( వుదయం ప్రతినిధి ) : నీతి నిజాయితీలతో పాటు రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ పోలీసులు విధులు నిర్వర్తించాలని పీఅండ్ఎల్ ఐజీ రమేష్ అన్నారు. గురువారం స్థానిక పోలీసు శిక్షణ కేంద్రంలో 9 నెలలపాటు నిరంతరంగా కఠోర శ్రమతో కూడిన శిక్షణను పూర్తి చేసుకున్న 6 జిల్లాలకు చెందిన 254 స్టైఫండరి ట్రైనీ సివిల్ కానిస్టేబుళ్లకు పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించారు. ఈ శిక్షణలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన 35 మంది, సూర్యాపేట కు చెందిన 129, జగిత్యాలకు చెందిన 34, ములుగుకు చెందిన 16, సంగారెడ్డికి చెందిన15, సైబరాబాద్ జిల్లాకు చెందిన 25 మంది పోలీస్ అభ్యర్థులు ఉన్నారు. శిక్షణ సమయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు, జైనూర్ సంఘటన, దేవీ నవరాత్రి ఉత్సవాల బందోబస్తు నిర్వహించారు. కాగా ఈ పరేడ్ లో ముఖ్య అతిథిగా తెలంగాణ పీఅండ్ఎల్ ఐజీ రమేష్ తో పాటు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, రెండవ బెటాలియన్ కమాండ్ డెంట్ నితిక పంత్, శిక్షణ ఐఏఎస్ అభిజ్ఞన్, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, కానిస్టేబుల్ ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ చట్టాన్ని ఉల్లంఘించకుండా రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ ప్రతి ఒక్కరూ విధులను నిర్వర్తించాలని సూచించారు. తాను కూడా ఒకప్పటి ఆదిలాబాద్ జిల్లాలో శిక్షణను తీసుకున్నట్లు గుర్తు చేశారు. పోలీసు ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమైన విషయమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం శిక్షణను తీసుకున్న కానిస్టేబుళ్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు సిబ్బందికి ఇండోర్, అవుట్డోర్, బెస్ట్ ఆల్రౌండర్, పరేడ్ కమాండర్ విభాగాలలో బహుమతులు ప్రదానం చేశారు. అదే విధంగా శిక్షణను అందించిన 50 మంది పోలీసు సిబ్బందికి, వైద్య సిబ్బంది, న్యాయసహాయం చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ సి.సమయ్ జాన్ రావు, అదనపు ఎస్పీ (ఆపరేషన్) బి.సురేందర్ రావు, డీఎస్పీలు ఎల్.జీవన్ రెడ్డి, బి.సురేందర్ రెడ్డి, ప్రకాష్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఐ జి రమేష్

# ప్రత్యక్ష వీక్షణ పద్ధతిలో విద్యాబోధన





ముధోల్, నవంబర్21 (వుదయం ప్రతినిధి) ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ కు చెందిన 6.వ తరగతి విద్యార్థులు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశంలో భాగంగా గురువారం ముధోల్ మండల కేంద్రములో జరిగిన వారసంతకు వెళ్లి అనేక విషయాలు పరిశీలించి వ్యాపారస్తులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో విద్యార్థులతో పాటు విషయాచార్యులు శ్రీనివాస్ ఉన్నారు. ప్రధానాచార్యులు సారథి రాజు మాట్లాడుతూ విద్యార్థులు క్షేత్ర పర్యటనల ద్వారా విషయ పరిజ్ఞానం అధికంగా నేర్చుకునే అవకాశం ఉంటుందని అంతేకాక అది ఎక్కువ కాలం గుర్తుంటుందని అందుకే చదువులో భాగంగా క్షేత్ర పర్యటనకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగుతుందని తెలియజేశారు.

# కలెక్టరేట్ లో ఏసిబి ట్రాప్

డోర్నకల్, నవంబర్21(వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని జిల్లా సర్వే మరియు భూమి రికార్డుల అధికారి కార్యాలయం లో గురువారం 20 వేలు లంచం తీసుకుంటూ సీనియర్ డ్రాఫ్ట్ మెన్ అధికారి జ్యోతి శర్మ బాయ్ ఏ. సి. బి కి పట్టుబడారు. కలెక్టర్ సమీకృత భవనంలో ఏసిబి అధికారులు జరుపుతున్నారు. లంచం తీసుకున్న అధికారిణి పైవిచారణ కొనసాగుతున్నట్లు వెల్లడించారు.

# బీసీ స్మశాన వాటిక అభివృద్ధికి కృషి

తాండూరు, నవంబర్21(వుదయం ప్రతినిధి): తాండూరు పట్టణంలోని బీసీ స్మశాన వాటిక అభివృద్ధికి చొరవ చూపుతామని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ విజ్ఞప్తి మేరకు గురువారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పోలీస్టేషన్ వెనుకాల ఉన్న బీసీ స్మశాన వాటికను సందర్శించారు. రాజ్ కుమార్ పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. బీసీ స్మశాన వాటిక అభివృద్ధికి చొరవ చూపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# దాతల సహకారం అభినందనీయం

భువనగిరి, నవంబర్21(వుదయం ప్రతినిధి): పాఠశాలకు దాతల సహకారం అభినందనీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధోపాధ్యాయులు కే. బీక్షమయ్య అన్నారు. గురువారం భీమవరంలో రేఖా ఫౌండేషన్ సౌజన్యంతో పాఠశాల విద్యార్థులకు 50 స్పోర్ట్స్ టీషర్ట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాల నదిరోహించాలని ఆకాంక్షించారు.

## దేవరకొండ మండల అధ్యక్షునిగా పోతురాజు ధనరాజ్ యాదవ్

దేవరకొండ, నవంబర్21(వుదయం ప్రతినిధి): బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ ఆదేశాల మేరకు, బీసీ పొలిటికల్ యువజన జేఏసీ దేవరకొండ మండల అధ్యక్షునిగా పోతురాజు ధనరాజ్ యాదవ్ నియామకం అయ్యారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం కార్యాలయంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు.

# మెదక్ ఎంపీ రఘునధన్ రావును కలిసిన జిన్నారం ప్రజలు

ఆందోల్, ,నవంబర్21(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా జిన్నారం గ్రామం ప్రజలు మెదక్ ఎంపీ రఘునధన్ రావును గురువారం కలిశారు. గ్రామంలో ప్రభుత్వ భూమి 1002 సర్వే నెంబర్లు వేస్తున్నటు వంటి అక్రమ రోడ్డు నిర్మాణ పనులు, రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఎంపీ రఘునందన్ రావుని కలిసి అక్రమ రోడ్డు నిర్మాణ పనులపై వెంటనే స్పందిస్తూ స్థానిక జిన్నారం ఎమ్మార్వోకు చరవాణి ద్వారా సమస్య తమ దృష్టికి వచ్చిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ తెలిపారు.

# 23, 24 తేదీల్లో ప్రత్యేక ఓటరు శిబిరాలు

సంగారెడ్డి, ,నవంబర్21(వుదయం ప్రతినిధి): పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 23, 24 తేదీల్లో ప్రత్యేక ఓటర్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో రవీందర్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి ఆర్టీవో కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

# జాతీయం – అంతర్జాతీయం




## గిగ్ వర్కర్ల చట్టం పటిష్టంగా ఉండాలి

న్యూఢిల్లీ: గిగ్ వర్కర్ల చట్టాన్ని పటిష్టంగా తీసుకురావాలని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ సూచించారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. గిగ్ వర్కర్ల కోసం తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా చట్టానికి ఆయన సూచనలు చేశారు. చట్టాన్ని మరింత ప్రభావవంతం చేసేందుకు ప్రజా సంప్రదింపులు జరపాలని సూచించారు. గత దశాబ్దంలో లక్షలాది మంది కార్మికులు గిగ్ ఎకానమీలో ఉన్నారని, ముఖ్యంగా తక్కువ నైపుణ్యం కలిగిన వారికి కూడా ఆ రంగం సులభంగా అవకాశాలను అందించిందని తెలిపారు. ప్రారంభ సంవత్సరాల్లో ఉదారమైన ప్రోత్సాహకాలు చాలా మందికి ఆదాయాన్ని సంపాదించే ఆస్తులను సంపాదిం చడంలో సహాయపడిందని పేర్కొన్నారు. ఈ చాలా పెద్ద మార్కెట్‌లోకి ప్రవేశించడానికి కార్మికులకు ఒక వేదికను కూడా అందించిందని, ముఖ్యంగా ప్రత్యామ్నాయ ఉద్యోగాలు లేనప్పుడు, జీవనోపాధి అవకాశాలను కనుగొన్న కార్మికుల విజయ గాథలతో ఈ రంగం నిండి ఉందని తెలిపారు. కార్మికులు తమ ఉపాధి కారణంగా ఉత్పన్నమయ్యే వారి సమస్యలను పదే పదే ఎత్తిచూపుతున్నారని గుర్తు చేశారు. దీనికి సంబంధించి నిబంధనలు లేకపోవడంతో చర్చలు జరపడం, లేదా న్యాయమైన పని నిబంధనలను డిమాండ్ చేసే వారి సామర్థ్యాన్ని మరింత తగ్గించిందని తెలిపారు. దోపిడీ పని పరిస్థితులు,

శ్రమ దోపిడీ, సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం లేకపోవడం వంటి వాటిని ఈ చట్టంలో పరిష్కరించాలని సూచన చేశారు. కార్మికులు తమ రోజువారీ పనిలో సామాజిక వివక్ష, అమానవీయ ప్రవర్తనతో పోరాడుతున్నారని తెలిపారు.

## వాతావరణ న్యాయం సూత్రపరిధిలోనే పరిష్కారం వుండాలి

బాకూ : పేద, వర్ధమాన దేశాల్లో వాతావరణ మార్పులపై చేపట్టే కార్యాచరణకు మద్దతునిచ్చే కొత్త వాతావరణ నిధి ఏర్పాటనేది 'వాతావరణ న్యాయం' అనే సూత్రం పరిధిలోనే కనుగొనాల్సి వుంటుందని భారత్ పేర్కొంది. పేద దేశాల ఇబ్బందులను తగ్గించే విషయంలో సంపన్న దేశాలు నాయకత్వ పాత్రను చేపట్టాలని డిమాండ్ చేసింది. వర్ధమాన దేశాలకూ తగిన కార్బన్ వాటాను ఇవ్వాలని కోరింది. ఈ మేరకు బాకూలో జరుగుతున్న కాప్ 29 చర్చల్లో భారత్ వైఖరిని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ స్పష్టం చేశారు. కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు ఏకపక్షంగా తీసుకునే నియంత్రిత వాణిజ్య చర్యలు వర్ధమాన దేశాల్లో వాతావరణ కార్యాచరణకు అవరోధం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కొత్తగా ఏర్పాటు చేయబోయే ఆర్థిక నిధి (ఎన్‌సిక్యుజి)ని వాతావరణ న్యాయం సిద్ధాంతం ప్రాతిపదికనే కనుగొనాలని ఆయన పేర్కొన్నారు. వర్ధమాన దేశాల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని విస్పష్టమైన రీతిలో బహుళత్తరమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

తద్వారా సుస్థిర అభివృద్ధికి, దారిద్ర్య నిర్మూలనకు వారి నిబద్ధతను ప్రకటించాలన్నారు. పేద దేశాల్లో వాతావరణ కాంక్షలను పెంపొందించేందుకు హరిత సాంకేతికతలు, నిధులు ఉచితంగా అందించడం తప్పనిసరని మంత్రి పేర్కొన్నారు. ఇందుకు విరుద్ధంగా, కొన్ని సంపన్న దేశాలు ఏకపక్షంగా చర్యలు తీసుకుంటూ వాతావరణ కార్యాచరణను మరింత క్లిష్టతరం చేస్తున్నాయని విమర్శించారు. ఇలా తలెత్తినటువంటి పరిస్థితుల్లో ప్రస్తుతం తామున్నామని చెప్పారు.



## వాతావరణ నిధి, ఉక్రెయిన్‌పై కుదరని రాజీ

రియో డీ జెనీరో: ఇక్కడ జరుగుతున్న జీ 20 సదస్సు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఇటలీ, ఇండోనేషియా, నార్వే, పోర్చుగల్, ఈజిప్ట్, దక్షిణ కొరియా సహా పలు దేశాల నేతలతో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలు, మార్గాలపై చర్చించారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపినాథ్, యురోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లతో కూడా మోడీ భేటీ అయ్యారు. నైజీరియాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని ఆదివారం ఇక్కడకు వచ్చిన మోడీ సోమవారం ఇటలీ ప్రధాని మెలోనితో సమావేశమై రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో ఇరు దేశాల మధ్య బంధాన్ని పటిష్టపరుచుకునేందుకు గల మార్గాలపై చర్చించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు కూడా పెట్టారు. ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థల ప్రయోజనాల కోసం కూడా ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని మెలోని ఆకాంక్షించారు.

ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబౌ సుబియాంటో, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌లతో కూడా మోడీ సమావేశమయ్యారు. రోదసీ, ఇంధన రంగాల్లో కలిసి పని చేయడంపై మాక్రాన్‌తో చర్చించారు. భారత్–ఇండోనేషియా దౌత్య సంబంధాలకు 75ఏళ్ళు పూర్తయిన నేపథ్యంలో ఈ సంబంధాలను మరింత పటిష్టపరుచుకునేందుకు కృషి చేయాలని ఇరువురు నేతలు అభిలషించారు.



## బైడెన్ ఉక్రెయిన్ సుదూర క్షిపణి ప్రయోగ

### ఆమోదాన్ని విమర్శించిన ట్రంప్

రష్యాకు వ్యతిరేకంగా అమెరికా సరఫరా చేసిన దీర్ఘశ్రేణి ఆయుధాలను ఉపయోగించడానికి కీవ్‌ను అనుమతించడం, అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అంతం చేయడానికి ప్రయత్నిస్తున్న సంఘర్షణను మరింత పెంచుతుందని కాబోయే వైట్ హౌస్ జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ అన్నారు. రష్యా భూభాగంపై దీర్ఘశ్రేణి క్షిపణులను ఉపయోగించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కు అనుమతి ఇచ్చారని న్యూయార్క్ టైమ్స్ ఆదివారంనాడు రాసింది. వాషింగ్టన్ ఈ విషయాన్ని ధవీకరించనూ లేదు లేదా తిరస్కరించనూ లేదు. వాల్జ్ మాజీ గ్రీన్ బెరెట్, ఫ్లోరిడా కాంగ్రెస్ సభ్యుడు. ట్రంప్ తన అగ్ర సహాయకుడిగా పని చేయడానికి నియమించాడు. సోమవారం ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ, అవుట్‌గోయింగ్ అడ్మినిస్ట్రేషన్ నిర్ణయాల గురించి తనకు తెలియలేదని, అలా తెలియజేయటం సంప్రదాయం అని ఆయన అన్నారు. 'ఇది యుద్ధ తీవ్రత నిచ్చెన పైకి మరొక మెట్టు' అని వాల్జ్ ఫాక్స్ హోస్ట్ బ్రియాన్ కిల్‌మీడ్‌తో అన్నారు. ఇది ఎక్కడికి వెళుతుందో ఎవరికీ తెలియదు. ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణులు, ఫిరంగిదళాలు, ఇప్పుడు వేలాది మంది సైనికులను వదులుతోంది. ఈ పరిమితిని ఎత్తివేయడం ద్వారా పరిపాలన ప్రతిస్పందిస్తుంది. ఉత్తర కొరియా మరింత మంది సైనికులను పంపింది. దక్షిణ కొరియా కూడా ఇప్పుడు అదేపని చేసుకోవచ్చని చెబుతోంది. రష్యాకు సహాయం చేయడానికి డెమొక్రటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా ఆయుధాలను, వేలాది మంది సైనికులను పంపిందని ఉక్రెయిన్ ఆరోపించింది. వాషింగ్టన్ ఈ విషయాన్ని ఎటువంటి నిర్ధారణ లేకుండానే అంగీకరించింది. కాబట్టి ఇది ఒక తీవ్ర నిర్ణయం, కానీ ఇది ఒక వ్యూహాత్మకమైనది అని వాల్జ్ జోడించారు. "అధ్యక్షుడు ట్రంప్ ఇక్కడ గొప్ప వ్యూహం గురించి మాట్లాడుతు న్నారు.

## కేంద్ర మాజీ మంత్రి చిదంబరానికి ఊరట



ఎయిర్సెల్ మ్యాక్సిస్ మనీలాండరింగ్ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత , మాజీ ఆర్థిక మంత్రి పి. చిదంబరానికి ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై విచారణకు అనుమతిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను న్యాయస్థానం నిలిపివేసింది. సింగిల్ జడ్జి ధర్మాసనం ఈ మేరకు ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఎయిర్‌సెల్ మ్యాక్సిస్ కేసులో చిదంబరం, ఆయన కుమారుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ ఛార్జిషీట్‌లు దాఖలు చేసింది. దీంతో ఆయనపై విచారణకు ట్రయల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను నిలిపివేయాలంటూ చిదంబరం హైకోర్టును ఆశ్రయించగా, తాజాగా ఆయనపై విచారణను నిలిపివేసింది. చిదంబరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎయిర్‌సెల్ మ్యాక్సిస్ ఒప్పందంలో పారిస్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు అనుమతుల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమం లోనే చిదంబరంతోపాటు ఆయన కుమారుడు కార్తీ చిదంబరంపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి సీబీఐ, ఈడీ రెండు వేర్వేరు ఛార్జిషీట్లను 2018 లో దాఖలు చేశాయి.




## అమెరికా ఎంబసీ ఖాళీ

కీవ్: రష్యా వైమానిక దాడి చేసే అవకాశం వుందని బుధవారం తమకు హెచ్చరిక వచ్చిందని కీవ్‌లోని అమెరికా ఎంబసీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా ఎంబసీని మూసివేస్తున్నట్లు వెల్లడించింది. రాయబార కార్యాలయంలోని ఉద్యోగులందరూ సురక్షిత ప్రాంతాల్లో వుండాల్సిందిగా ఎంబసీ సూచనలు జారీ చేసింది. అప్రమత్తంగా వుండాల్సి వస్తే తక్షణమే షెల్టర్లలో తల దాచుకునేందుకు సంసిద్ధులు కావాల్సిందిగా కీవ్‌లోని అమెరికన్లకు సూచించింది. ఉక్రెయిన్‌లో రష్యా వైమానిక దాడులు నిత్యకృత్యంగా మారిన నేపథ్యంలో ప్రత్యేకించి ఎంబసీకి హెచ్చరిక వచ్చినందున దీనిపై అప్రమత్తం అయ్యారు. రష్యాలోని బ్రియాన్స్క్ ప్రాంతంలో ఆయుధాల గిడ్డంగిపై అమెరికా తయారీ దీర్ఘశ్రేణి క్షిపణులతో దాడి జరిగిందని మాస్కో ప్రకటించిన ఒక రోజు తర్వాత ఎంబసీపై దాడి హెచ్చరిక వెలువడింది. రష్యా లోపల ప్రాంతాలపై అమెరికా అందచేసిన ఆయుధాలతో ఉక్రెయిన్ దాడి చేసిన నేపథ్యంలో ఆ దాడిని నాటో దేశాలు, అమెరికా, యూరోపియన్ దేశాలు చేసిన యుద్ధంగానే పరిగణిస్తామని పుతిన్ హెచ్చరించారు. ఒకవేళ అదే పరిస్థితి ఎదురైతే, మారిన ఆ ఘర్షణల ప్రభావాన్ని దృష్టిలో వుంచుకుని, తమకు వచ్చే బెదిరింపులను పరిగణనలోకి తీసుకుని తగు నిర్ణయాలు తీసుకుంటామని పుతిన్ పేర్కొన్నారు.

## రెండు రాష్ట్రాల్లో ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు

మహారాష్ట్ర, ఝూరండ్‌లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. దీనితో ఎన్‌డిఎ, ఇండియా కూటమి మధ్య హోరాహోరీ ఎన్నికల పోరుకు తెర పడినట్లయింది. ఝూర?ండ్‌లో రెండవది, తుది విడత పోలింగ్ జరగగా, మహారాష్ట్రలో ఒకే దఫా ఎన్నికలు ముగిశాయి. రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం (23న) ప్రకటిస్తారు. రెండు రాష్ట్రాల్లో పోలింగ్ ఉదయం 7 గంటలకు మొదలు కాగా, మహారాష్ట్రలో సాయంత్రం 6 గంటలకు, ఝూర?ండ్‌లో సాయంత్రం 5 గంటలకు ముగిసింది. అప్పటి వరకు జరిగిన పోలింగ్ ప్రకారం, మహారాష్ట్రలో 58.22 శాతం, ఝూర?ండ్‌లో 67.59 శాతం పోలింగ్ నమోదైంది. అయితే, క్యూలలో నిల్చున్నవారికి వోటింగ్‌కు అవకాశం ఇవ్వడంతో పోలింగ్ శాతం స్వల్పంగా పెరగవచ్చు,మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగగా, 4136 మంది అభ్యర్థులు పోటీ చేశారు. మహాయుతి కూటమిలో భాగంగా బిజెపి 149, ఏక్‌నాథ్ షిండే శివసేన 81, అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్‌సిపి 59 స్థానాల్లో పోటీ చేశాయి. ప్రతిపక్ష మహావికాస్ అఘాడి (ఎంవిఎ)లో కాంగ్రెస్ 101, ఉద్ధవ్ థాక్రే సారథ్యంలోని శివసేన (యుబిటి) 95, ఎన్‌సిపి (శరద్ పవార్) 86 స్థానాలకు పోటీ చేశాయి. ఇక ఝూర?ండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు గాను ఇండియా కూటమిలోని జెఎంఎం 43, కాంగ్రెస్ 30, ఆర్‌జెడి 6 స్థానాలకు పోటీ చేయగా సిపిఐ (ఎంఎల్) ఒక స్థానానికి అభ్యర్థిని నిలిపింది. బిజెపి 68, ఎజెఎస్‌యు 10, జెడి (యు) 2 సీట్లకు పోటీ చేయగా చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్‌జెపి (ఆర్‌వి) ఒక సీటుకు అభ్యర్థిని నిలిపింది.

## 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డుల ఏరివేత



డిజిటలైజేషన్ వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థలో భారీ స్థాయిలో మార్పులు వచ్చాయని తద్వారా ఆహార భద్రతలో ప్రపంచానికే బెంచ్ మార్కును నెలకొల్పినట్టయిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ వ్యవస్థ ద్వారా దేశంలో మొత్తంగా 80.6కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతుండగా, ఆధార్ ధ్రువీకరణ, ఈకేవైసీ వెరిఫికేషన్‌ల ద్వారా 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డులు తొలగిపోయాయని పేర్కొంది. కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ ప్రకారం %% ఇప్పటివరకు 20.4 కోట్ల రేషన్‌కార్డుల డిజిటలీకరణ పూర్తయింది. దేశ వ్యాప్తంగా 5.33 లక్షల చౌకధరల దుకాణాలకు ఈ పోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వీటి సాయంతో 99.8 శాతం కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేయగా, 98.7 శాతం లబ్ధిదారుల ధ్రువీకరణ పూర్తయింది. మరోవైపు ఈ కేవైసీ ప్రక్రియతో ఇప్పటివరకు 64 శాతం లబ్ధిదారుల వెరిఫికేషన్ పూర్తయింది. ఆహార పదార్థాల సరఫరా విషయంలోనూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పకడ్బందీగా వ్యవహరిస్తోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.న సరకు రవాణాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌నూ రైల్వేలతో అనుసంధానించామని తెలిపింది. ఇక వన్ నేషన్ వన్ రేషన్ కార్డు పథకంతో లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా సరకులు తీసుకునే అవకాశం కలిగిందని తెలిపింది.

## జార్ఖండ్‌లో ఎన్డీఏకే విజయావకాశాలు

ఖనిజ సంపదకు నిలయమైన జార్ఖండ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఎన్డీఏ, 'ఇండియా' కూటములకు ప్రతిష్టాత్మకంగా మారాయి. 24 జిల్లాలు, ఐదు డివిజన్లు ఉన్న జార్ఖండ్‌లో 81అసెంబ్లీ స్థానాలున్నాయి. ఉత్తర భారత దేశంలోనే అధికంగా ఆదివాసీల ప్రాబల్యం ఉన్న రాష్ట్రం జార్ఖండ్. జెఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఐఎమ్ఎల్ పార్టీలతో కూడిన 'ఇండియా' కూటమి, బిజెపి, ఎజెఎస్‌యు, జేడీ(యూ), ఎల్‌జిపి పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో పోటాపోటీగా తలపడ్డాయి. జార్ఖండ్‌లో ప్రస్తుతం జెఎంఎం నేతృత్వంలోని 'ఇండియా' కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. రాష్ట్ర శాసనసభ ఎన్నికలపై క్షేత్రస్థాయిలో పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ ఎగ్జిట్ పోల్ నిర్వహించింది. ఎగ్జిట్ పోల్‌లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ జార?ండ్‌లో అధికారం చేపట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 81 శాసనసభ స్థానాలున్న జార్ఖండ్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ సీట్లు 41. బిజెపి (42 నుండి 48స్థానాలు), ఎజెఎస్‌యు (25), కాంగ్రెస్ (814), జెఎంఎం (1623), ఇతరులు (610) స్థానాలు పొందే అవకాశాలున్నాయని ఎగ్జిట్ పోల్ సర్వేలో తేలింది. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాల ప్రకారం బిజెపి 42.1 శాతం, ఎజెఎస్‌యు 4.6 శాతం, కాంగ్రెస్ 16.2 శాతం, జెఎంఎం 20.8 శాతం, ఇతరులు 16.3 శాతం ఓట్లు పొందనున్నాయి. ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం ప్లస్ ఆర్ మైనస్ ఉండే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో డివిజన్ల వారీగా పార్టీల బలాబలాలను అంచనా వేస్తే.. కొల్హాన్ డివిజన్‌లో 2019 ఎన్నికల్లో జెఎంఎం ఆధిక్యత సాధించగా, ప్రస్తుతం బిజెపి మెరుగ్గా కనిపిస్తున్నా 'ఇండియా' కూటమి ఇక్కడ గట్టి పోటీ ఇచ్చింది.

## చైనా రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ చర్చలు



రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం వియంతియేన్‌లో చైనా రక్షణ శాఖ మంత్రి డాంగ్ జున్‌తో ప్రతినిధి స్థాయి చర్చలు జరిపారు. తూర్పు లడఖ్‌లో ఘర్షణ ప్రాంతాల నుంచి భారత్, చైనా సైన్యాలు తమ దళాలను పూర్తిగా ఉపసంహరించుకున్న కొన్ని వారాల తరువాత ఉభయ మంత్రుల మధ్య భేటీ జరిగింది. పది దేశాల ఏషియన్ బృందం, చర్చల భాగస్వాములు కొందరి సమ్మేళనం సందర్భంలో లావోస్ రాజధాని వియంతియేన్‌లో ఈ సమావేశం చోటు చేసుకుంది. 'రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లావోస్ వియంతియేన్‌లో చైనా రక్షణ శాఖ మంత్రి డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక సమావేశం జరిపారు' అని రాజ్‌నాథ్ సింగ్ కార్యాలయం 'ఎక్స్'లో తెలియజేసింది. భారత, చైనా దళాలు దాదాపు నాలుగున్నర సంవత్సరాల విరామం తరువాత దెప్‌చోక్, దెప్సాంగ్ ప్రాంతాల్లో గస్తీ కార్యకలాపాలను తిరిగి మొదలుపెట్టాయి. ప్రధానంగా ఏషియన్ రక్షణ శాఖ మంత్రుల ప్లస్ (ఎడిఎంఎం ప్లస్) సమావేశానికి హాజరయ్యే నిమిత్తం రాజ్‌నాథ్ సింగ్ తన మూడు రోజుల పర్యటనను బుధవారం వియంతియేన్‌లో ప్రారంభించారు. పది దేశాల ఏషియన్, దాని ఎనిమిది చర్చల భాగస్వామ్య దేశాలు భారత్, చైనా, ఆస్ట్రేలియా, జపాన్, న్యూజిలాండ్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, రష్యా, యునైటెడ్ స్టేట్స్‌తో కూడిన వేదిక ఎడిఎంఎంప్లస్. ఎడిఎంఎంప్లస్ ప్రస్తుత అధ్యక్ష దేశం హోదాలో లావోస్ ఈ సమావేశానికి ఆతిథ్యం ఇస్తోంది.

# చక్కని ఆరోగ్యం

అప్పుడెప్పుడో వెంకటేష్, రేవతి హీరో, హీరోయిన్లుగా తెరకెక్కిన ప్రేమ సినిమా గుర్తుందా.. అందులో హీరోయిన్ దగ్గుకు, జలుబు, జ్వరం ఇలా రకరకాల వ్యాధుల పేరు చెప్పి.. టాబ్లెట్స్ ను పిప్పర్ మెంట్స్ లా మింగేస్తూ ఉంటుంది. చివరికి ఆ టాబ్లెట్స్ ప్రభావంతో ఎ మందులు పనిచేయక ప్రాణాలు కోల్పోతుంది. అది సినిమాలో పాత్ర నేటి జనరేషన్ కు సరిగ్గా సరిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో యాంటీబయాటిక్స్ వాడకం గణనీయంగా పెరిగింది. భారతదేశంలో కూడా ఈ మందుల వినియోగం పెరుగుతోంది. దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యల విషయంలో వైద్యులను సంప్రదించకుండానే యాంటీబయాటిక్స్ తీసుకుంటున్నారు. దీంతో ప్రాణాపాయం బారిన పడుతున్నారు. యాంటిబయాటిక్స్ వాడకం పెరిగిపోవడం ఆందోళనకు గురిచేస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో ఈ మందుల వాడకం గణనీయంగా పెరిగింది. మితిమీరిన వినియోగం ఆరోగ్యానికి కూడా చాలా హాని కలిగిస్తుంది. యాంటీబయాటిక్స్ అధికంగా వాడటం వల్ల శరీరంలో ఉండే బ్యాక్టీరియాకు నిరోధకత ఏర్పడుతుంది. దీంతో వ్యాధిపై మందులు ప్రభావం చూపించడం లేదు. దీంతో రోగులకు చికిత్స అందక ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యానికి యాంటీబయాటిక్స్ వాడకం ఎంత ప్రమాదకరం? ఎలా ప్రాణాంతకంగా మారుతున్నాయి? దీని గురించి నిపుణుల చెప్పిన విషయాలు తెలుసుకుందాం.. ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అలైడ్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ సంగీతా శర్మ భారతదేశంలో యాంటీబయాటిక్స్ వాడకం విషయంపై మాట్లాడుతూ.. కోవిడ్ సమయంలో, తరువాత యాంటీబయాటిక్స్ వాడకం గణనీయంగా పెరిగిందని చెప్పారు. ముఖ్యంగా సెకండ్ వేవ్ నుంచి యాంటీబయాటిక్స్ ను ఉపయోగించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. అనేక రకాల యాంటీబయాటిక్స్ ప్రస్తుతం అందుబాటులో ఉన్నందున.. ఎ చిన్న ఇబ్బంది వచ్చినా వెంటనే వీటిని కొనుగోలు చేస్తున్నారు. వైద్యుడిని సంప్రదించకుండా వాటిని వినియోగిస్తారు. యాంటీబయాటిక్స్ ఎక్కువగా వాడుతున్నారు. దుర్వినియోగం చేస్తున్నారు. ఇలా ఎక్కువగా యాంటీబయాటిక్స్ తీసుకోవడం వలన కొన్ని రకాల మందులు శరీరంపై ఎలాంటి ప్రభావం చూపించడం లేదు అంతేకాదు మంచి బ్యాక్టీరియా కూడా చనిపోతున్నాయి. దీని వల్ల శరీరంలో చెడు బాక్టీరియా వ్యాపించి మంచి వాటిని అధిగమిస్తోంది. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. యాంటీబయాటిక్స్ ఎలా ప్రమాదకరంగా మారుతున్నాయంటే యాంటీబయాటిక్స్ విపరీతంగా వాడుతున్నారని డాక్టర్ సంగీత చెబుతున్నారు. కొంతమంది వైద్యులను సంప్రదించకుండా వాటిని సొంతంగా కొనుగోలు చేసి మరీ వాడుతున్నారు.

యాంటీబయాటిక్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో ఉండే బ్యాక్టీరియా ఈ మందులకు వ్యతిరేకంగా బలంగా తయారవుతుంది. ఈ మందులకు వ్యతిరేకంగా ప్రతిఘటన బ్యాక్టీరియాలో అభివృద్ధి చెందుతుంది. అంటే బ్యాక్టీరియాపై యాంటీబయాటిక్ ప్రభావం ఆగిపోతుంది. అటువంటి పరిస్థితిలో ఈ ఔషధం రోగికి ఇచ్చినప్పుడు.. అది ప్రభావితం చేయదు. అటువంటి పరిస్థితిలో చికిత్సకు ఎటువంటి ఉపయోగం ఉండు. దీంతో ఒకొక్కసారి రోగి మరణిస్తాడు. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ కారణంగా



ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మిలియన్ల మరణాలు సంభవిస్తున్నాయి.

## ఈ లక్షణాలు కనిపిస్తుంటే జాగ్రత్త



డిప్రెషన్, రక్తహీనత, అలసట, బలహీనత ఇవి శరీరంలో విటమిన్ బి12 లోపానికి ప్రధాన సంకేతాలు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ విటమిన్ లోపం ప్రజలలో ఎక్కువగా కనిపిస్తుంది. పట్టణ ప్రాంతాల్లో ఇది పెద్ద సమస్యగా మారింది. విటమిన్ B12 ఎందుకు తగ్గుతుంది? ఇది ఏ వ్యాధులకు కారణమవుతుంది? ఈ విటమిన్ లోపాన్ని ఎలా భర్తీ చేసుకోవాలి? దేశంలో పెరుగుతున్న రకరకాల వ్యాధుల మధ్య విటమిన్ B12 లోపం కూడా గత కొన్ని సంవత్సరాలుగా పెద్ద సమస్యగా మారింది. నేషనల్ ఇన్నిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం దేశంలో 30 శాతం మంది ఈ విటమిన్ లోపంతో బాధపడుతున్నారు. తప్పుడు ఆహారపు అలవాట్లు, చెడు జీవనశైలి, జంక్ ఫుడ్ తినే అలవాటు పెరగడం ఈ విటమిన్ లోపానికి ప్రధాన కారణాలు. విటమిన్ బి 12 లోపం చాలా సాధారణమైంది. ఇప్పుడు వైద్యులు దాదాపు ప్రతి వ్యక్తి కనీసం 6 నెలలకు ఒకసారి పరీక్ష చేయించుకోవాలని సలహా ఇస్తున్నారు. ఎందుకంటే ఈ విటమిన్ లోపం ఉంటే శరీరంలో అనేక రకాల వ్యాధులకు వెల్కమ్ చెప్పినట్లే అంటున్నారు. విటమిన్ B12 లోపం వల్ల ఏ వ్యాధులు వస్తాయి? ఈ విటమిన్ లోపాన్ని ఎలా భర్తీ చేయవచ్చు? ఈ విషయం గురించి వివరంగా తెలుసుకుందాం. అమెరికన్ సొసైటీ ఆఫ్ హెమటాలజీ ప్రకారం విటమిన్ B12 లోపం శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ విటమిన్ లోపం అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. విటమిన్ బి 12 తక్కువగా ఉంటే శరీరంలో ఎర్ర రక్త కణాలు కూడా తగ్గడం ప్రారంభిస్తాయి. కొంతమందికి మెగాలోబ్లాస్టిక్ అనీమియా కూడా ఉంటుంది. ఇందులో పెద్ద ఎర్ర కణాలు ఏర్పడతాయి. ఇవి శరీరానికి మేలు చేయవు. విటమిన్ B12 లోపం ప్రధాన లక్షణం రక్తహీనత. రక్తహీనత కారణంగా శరీరంలో రక్తం లోపం ఏర్పడుతుంది.. ఇది ప్రమాదకరం కావచ్చు. డైటీషియన్ డాక్టర్ రక్షిత మెహ్రా శరీరంలో విటమిన్ బి12 లోపానికి చాలా కారణాలు ఉన్నాయని చెప్పారు. సాధారణంగా వెజ్ డైట్ తీసుకునే వారిలో ఈ విటమిన్ లోపం ఉంటుంది. అయితే గతంలో కంటే ఇప్పుడు కొరత ఎక్కువగా కనిపిస్తోంది. తినే ఆహారంలో పాలు, పెరుగు వెన్న, ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు వంటి ఆరోగ్యకరమైన ఆహారాలు లేకపోవడం దీనికి కారణం. ఇప్పుడు ప్రజలు ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ ను ఎక్కువగా తింటారు.

ఈ రకమైన ఆహారం శరీరంలో విటమిన్ B12 శోషణ ప్రక్రియను తగ్గిస్తుంది. విటమిన్ B12 శరీరం స్వయంగా ఉత్పత్తి చేయబడదు. ఆహారం నుంచి మాత్రమే లభిస్తుంది. కనుక ఈ విటమిన్ లోపం రాకుండా తగిన ఆహారాన్ని తీసుకోవాలి.

## చలికాలంలో తినాల్సిన ఆహారం

చలికాలంలో ఉదయం సూర్యుడి రాక కాస్త ఆలస్యమవుతుంది. పగటి కాలం తగ్గుతుంది. వాతావరణం చల్లగా మారిపోతోంది..చలితీవ్రత అధికంగా ఉంటుంది. ఈ కారణాలతో చలికాలంలో శరీరంలో ఎనర్జీ లెవెల్స్ తక్కువగా ఉన్నట్టు అనిపిస్తుంది..యాక్టివ్?నెస్ బాగా తగ్గుతుంది. ఉదయాన్నే శరీరం బద్ధకంగా అనిపిస్తుంది. అయితే, కాలంతో పాటు వచ్చే ఈ సవాళ్లను పోషకాలు ఉండే ఆహారంతో ఎదుర్కోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. కొన్ని రకాల ఆహారాలు తప్పక తీసుకోవడం వల్ల శరీరం చురుగ్గా మారుతుంది. రోగ నిరోధక శక్తి మెరుగవుతుంది. వింటర్ సీజన్ మొదలైంది. ఇప్పటికే ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతున్నాయి..చలిగాలులు, పొడి వాతావరణం కారణంగా ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదముంది..చలికాలంలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది..వీటి వల్ల శరీరమంతా నీరసంగా మారుతుంది..అందుకే చలికాలంలో వెచ్చగా ఉండటం కూడా ముఖ్యం.. ఈ సీజన్లో వచ్చే వ్యాధుల్ని తట్టుకోవాలంటే శరీరానికి కావాల్సిన శక్తిని అందించాలి. చలికాలంలో వాతావరణ ప్రభావంతో శరీరం అంత చురుగ్గా ఉండదు. బద్ధకంగా అనిపిస్తుంది. అయితే, కొన్ని రకాల ఆహారాలు తినడం వల్ల శీతాకాలంలో యాక్టివ్?నెస్ పెరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆకుకూరలు.. ఫీల్?గుడ్ న్యూట్రోట్రాన్స్మిటర్ 'సెరోటిన్' ఉత్పత్తిని శరీరంలో ఫోలెట్, విటమిన్ బీ పెంచగలవు. పాలకూర, కేల్ లాంటి ఆకుకూరల్లో ఈ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాల వల్ల శరీరం బద్ధకం అనిపించడం తగ్గుతుంది. వీటిలో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. దీంతో రోగ నిరోధక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. ఆక్సిడేటివ్ ఒత్తిడి ప్రభావాన్ని ఇవి తగ్గించగలవు. సిట్రస్ పండ్లు.. నారింజ, చీనీ, నిమ్మ లాంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సీ ఎక్కువగా ఉంటుంది. రోగ నిరోధక శక్తి వ్యవస్థ మెరుగ్గా పని చేసేందుకు విటమిన్ సీ ఎంతగానో తోడ్పడుతుంది. సిట్రస్ పండ్లలో యాంటీబ్యాక్టీరియల్ గుణాలు కూడా ఎక్కువగా ఉంటాయి. చలికాలంలో సీజనల్ ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని ఇవి రక్షిస్తాయి. జీర్ణాన్ని కూడా మెరుగుపరుస్తాయి..

ఒమేగా–3 యాసిడ్స్ కోసం ఫ్యాటీ చేపలు.. సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ లాంటి ఫ్యాటీ చేపల్లో ఉండే ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్లు మెదడు పనితీరును చురుగ్గా మారుస్తాయి. మూడ్?ను చురుగ్గా చేస్తాయి. ఆందోళన, డిప్రెసివ్ డిజార్డర్ లక్షణాలను ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ తగ్గిస్తాయి. ఈ చేపలను వారంలో మూడుసార్లు తీసుకుంటే ఇమ్యూనిట్ పవర్ పెరుగుతుంది..పులియబెట్టిన ఫుడ్స్ పెరుగు,యగర్ట్, కెఫిర్, కిమ్చి లాంటి పులియబెట్టిన ఆహారాలు.. పేగుల్లో ఆరోగ్యకరమైన మైక్రో బయోమ్?లను మెరుగు పరుస్తాయి..ఈ ప్రోబయోటిక్ ఫుడ్స్ తినడం వల్ల కడుపు మెరుగ్గా ఉండి శరీరం బరువుగా ఫీల్ అవదు. చురుకైన మూడ్ ఉంటుంది. శారీరక ఆరోగ్యాన్ని ఈ ఫర్మెంటెడ్ ఫుడ్స్ మెరుగుపరుస్తాయి..




## షుగర్ ఉన్నవారు ఖర్జూరం తినవచ్చా?



షుగర్ ఉన్నవారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో భాగంగా తీపి పదార్థాలు, స్వీట్స్ తినకూడదని అంటారు. అయితే డయాబెటిస్ ఉన్నవారు ఖర్జూరం తినవచ్చా లేదా అనే సందేహం ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది. ఆ విషయం గురించి తెలుసుకుందాం. ఖర్జూరంలో పోషకాలు అధికంగా ఉంటాయి. చాలామంది ఖర్జూరం ఇష్టంగా తింటారు. అయితే డయాబెటిస్ ఉన్నవారు మితంగా తింటేనే మంచిది. ఖర్జూరంలో ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, జింక్, విటమిన్లు ఎ, కె, బి–కాంప్లెక్స్ విటమిన్ లు సమృద్ధిగా ఉంటాయి. ఖర్జూరంలో మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండటం వల్ల రక్తపోటును నియంత్రించడంలో తోడ్పడుతుంది. ఖర్జూరంలో పోషకాలు అధికంగా ఉంటాయి. చాలామంది ఖర్జూరం ఇష్టంగా తింటారు. అయితే డయాబెటిస్ ఉన్నవారు మితంగా తింటేనే మంచిది. ఖర్జూరంలో ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, జింక్, విటమిన్లు ఎ, కె, బి–కాంప్లెక్స్ విటమిన్ లు సమృద్ధిగా ఉంటాయి. ఖర్జూరంలో మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండటం వల్ల రక్తపోటును నియంత్రించడంలో తోడ్పడుతుంది. డయాబెటిస్తో బాధపడేవారు రోజూ 2 లేదా 3 ఖర్జూరాలను తింటే రక్తపోటు అదుపులో ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఖర్జూరంలోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ని తగ్గించి గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

డయాబెటిస్.. దీన్నే షుగర్, చక్కెర వ్యాధి అని కూడా పిలుస్తారు.. ప్రస్తుత జీవన శైలి కారణంగా డయాబెటిస్ చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా మారింది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వయసుతో సంబంధం లేకుండా వంశపారంపర్యంగా వచ్చే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అదే విధంగా సరిలేని లైఫ్స్టైల్ కారణంగా కూడా షుగర్ ఎటాక్ అవుతుంది. ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించే చికిత్స లేనప్పటికీ దాన్ని అదుపులో ఉంచే మార్గాలు అనేకం ఉన్నాయి..దానిని సకాలంలో గుర్తించి కంట్రోల్ చేసుకోవాలి. లేకపోతే ఇతర అవయవాలపై ఎఫెక్ట్ చూపిస్తుంది. కాబట్టి

## పీరియడ్స్ సక్రమంగా రావడం లేదా?



నేటి జీవనవిధానం వల్ల చాలా మంది అమ్మాయిలు పీరియడ్స్ సమస్యలతో బాధపడుతున్నారు.

కొందరికి నెలకు రెండు సార్లు పీరియడ్స్ వస్తుంటే.. మరికొందరికేమో రెండు, మూడు నెలలకు ఒకసారి వస్తుంది. ఇలా ఎందుక జరుగుతుందో తెలియక తీవ్ర ఆందోళనకు గురవుతుంటారు.. జీవనశైలి, ఆహారపుటలవాట్లలో వచ్చిన మార్పుల వల్ల యువతను అనేక రకాల ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. వాటిల్లో క్రమరహిత రుతుక్రమం ఒకటి. చాలా వరకు ఋతు చక్రాలు 28 రోజులు ఉన్నప్పటికీ, 21–35 రోజుల మధ్యలో వస్తుంటుంది. కానీ 35 రోజుల కంటే ఎక్కువ రోజులు పీరియడ్స్ ఆలస్యం అయితే మాత్రం అప్రమత్తంగా ఉండాలి. జీవనశైలి, ఆహారపుటలవాట్లలో వచ్చిన మార్పుల వల్ల యువతను అనేక రకాల ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. వాటిల్లో క్రమరహిత రుతుక్రమం ఒకటి. చాలా వరకు ఋతు చక్రాలు 28 రోజులు ఉన్నప్పటికీ, 21–35 రోజుల మధ్యలో వస్తుంటుంది. కానీ 35 రోజుల కంటే ఎక్కువ రోజులు పీరియడ్స్ ఆలస్యం అయితే మాత్రం అప్రమత్తంగా ఉండాలి. సాధారణంగా పీరియడ్స్ ఆలస్యంగా రావడానికి ప్రధాన కారణం హార్మోన్ల మార్పులే. పాలీసిస్టిక్ ఓవరీ డిజార్డర్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ అనేవి స్త్రీ తన నెలవారీ ఋతు చక్రం సగటు కంటే ఎక్కువ కాలం తప్పిపోవడానికి ప్రధాన కారణం. హార్మోన్ల అసమతుల్యత ఫలితంగా అండాశయాలపై తిత్తులు ఏర్పడినప్పుడు PCOS, PCOD వంటి హార్మోన్ల సమస్యలు వస్తాయి. సాధారణంగా పీరియడ్స్ ఆలస్యంగా రావడానికి ప్రధాన కారణం హార్మోన్ల మార్పులే. పాలీసిస్టిక్ ఓవరీ డిజార్డర్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ అనేవి స్త్రీ తన నెలవారీ ఋతు చక్రం సగటు కంటే ఎక్కువ కాలం తప్పిపోవడానికి ప్రధాన కారణం.

సాధారణ శరీర బరువు కంటే తక్కువగా ఉండటం అండోత్సర్గముతో సహా ముఖ్యమైన శరీర విధులలో మార్పులకు కారణమవుతుంది. అందువల్ల, తక్కువ బరువు ఉన్న స్త్రీలు తరచుగా రుతుక్రమ సమస్యలతో బాధపడవచ్చు. అలాగే మధుమేహం, ఉదరకుహర వ్యాధులు, కొన్ని రకాల ప్రేగు సమస్యలతో బాధపడుతున్న వారిలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ఋతు సమస్యలు ఎక్కువగా వస్తాయి. మీకూ పీరియడ్స్ ఆలస్యంగా వస్తుంటే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది. సాధారణ శరీర బరువు కంటే తక్కువగా ఉండటం అండోత్సర్గముతో సహా ముఖ్యమైన శరీర విధులలో మార్పులకు కారణమవుతుంది. అందువల్ల, తక్కువ బరువు ఉన్న స్త్రీలు తరచుగా రుతుక్రమ సమస్యలతో బాధపడవచ్చు. అలాగే మధుమేహం, ఉదరకుహర వ్యాధులు, కొన్ని రకాల ప్రేగు సమస్యలతో బాధపడుతున్న వారిలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ఋతు సమస్యలు ఎక్కువగా వస్తాయి. మీకూ పీరియడ్స్ ఆలస్యంగా వస్తుంటే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది.

## సీజన్ మారినప్పుడల్లా జలుబు, దగ్గు వేదిస్తుందా?

కొంత మందికి సీజన్ మారినప్పుడల్లా ఆరోగ్య సమస్యలు ఒకదాని తర్వాత ఒకటి దాడి చేస్తాయి. దీనివల్ల రోజువారీ జీవన విధానం కష్టంగా మారుతుంది. ముఖ్యంగా జలుబు, దగ్గు ఓ పట్టాన వదలవు. ఇలాంటి వారికి ఇంట్లోనే చక్కని ఉపశమనం పొందొచ్చు. సీజన్ మారుతున్న సమయంలో హఠాత్తుగా జలుబు చేయడం సర్వసాధారణం. ముఖ్యంగా ఈ సమయంలో చాలా మంది జలుబు కారణంగా ఛాతీ సమస్యలతో బాధపడుతుంటారు. ఛాతీ ఒకసారి చల్లగా మారి, ఊపిరి సలపకుండా అవుతుంది. ఇది చాలా బాధాకరంగా ఉంటుంది. సీజన్ మారుతున్న సమయంలో హఠాత్తుగా జలుబు చేయడం సర్వసాధారణం. ముఖ్యంగా ఈ సమయంలో చాలా మంది జలుబు కారణంగా ఛాతీ సమస్యలతో బాధపడుతుంటారు. ఛాతీ ఒకసారి చల్లగా మారి, ఊపిరి సలపకుండా అవుతుంది.



ఇది చాలా బాధాకరంగా ఉంటుంది. శ్వాస ఆడకపోవడం వల్ల ముక్కు కారడం కొనసాగుతుంది. ఆపై డాక్టర్ వద్దకు పరుగెత్తాల్సి వస్తుంది. కానీ డబ్బు ఖర్చు లేకుండా ఈ సమస్య పరిష్కరించుకోవచ్చు. మీకు కావలసిందల్లా ఇంట్లో వాము, బెల్లం ఉండటం మాత్రమే. ఈ రెండితో తయారు చేసిన పానీయం తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. బెల్లం నీరు తాగడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. శ్వాస ఆడకపోవడం వల్ల ముక్కు కారడం కొనసాగుతుంది. ఆపై డాక్టర్ వద్దకు పరుగెత్తాల్సి వస్తుంది. కానీ డబ్బు ఖర్చు లేకుండా ఈ సమస్య పరిష్కరించుకోవచ్చు. మీకు కావలసిందల్లా ఇంట్లో వాము, బెల్లం ఉండటం మాత్రమే. ఈ రెండితో తయారు చేసిన పానీయం తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. వాము, బెల్లం రెండు శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయి. కాబట్టి ఈ డ్రింక్ తాగడం వల్ల శరీరం వెచ్చగా ఉంటుంది. సీజన్ మారుతున్న సమయంలో ఈ డ్రింక్ తాగడం వల్ల జలుబుల భయం ఉండదు. వాము, బెల్లం రెండు శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయి. కాబట్టి ఈ డ్రింక్ తాగడం వల్ల శరీరం వెచ్చగా ఉంటుంది. సీజన్ మారుతున్న సమయంలో ఈ డ్రింక్ తాగడం వల్ల జలుబుల భయం ఉండదు.

# సినిమా



## తాను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నా

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ లీడింగ్‌లో కొనసాగుతోంది మీనాక్షి చౌదరి సుశాంత్ నటించిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఈ భామ ఇటీవలే లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్ కొట్టింది. ఈ భామ అక్కినేని సుశాంత్‌ను పెళ్లి చేసుకోబోతుందని ఇండస్ట్రీ సర్కిల్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై మీనాక్షి చౌదరి క్లారిటీ ఇచ్చేసింది. మెకానిక్ రాకీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా ఈ విషయమై మాట్లాడుతూ.. తాను కూడా ఈ పుకార్లను విన్నానని చెప్పింది. వెడ్డింగ్ అంటూ వస్తోన్న వార్తలను కొట్టిపారేస్తూ.. తాను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నానని స్పష్టం చేసింది. అంతేకాదు సలార్ 2లో తాను భాగస్వామ్యం అవుతున్నట్టు వస్తున్న వార్తల్లో కూడా నిజం లేదని చెప్పింది. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌లో ఏదైనా ముఖ్యమైన విషయముంటే అందరితో షేర్ చేసుకుంటానంది.
మీనాక్షి చౌదరి ఇటీవలే మట్కాతో ప్రేక్షకుల ముందుకు రాగా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ భామ మరోవైపు వెంకటేశ్–అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కుతున్న సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.



## 2025 ఫస్ట్ హాఫ్‌ను టేకోవర్ చేసిన ధనుష్..

### కుబేర సహా 3 సినిమాలు

కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ రాయన్ సక్సెస్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ ఫాంలో కొనసాగుతున్నాడు. ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నటిస్తోన్న కుబేర కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నాడు. ధైర్యవంతులనే అదృష్టం వరిస్తుంది.. అంటూ చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో నవ్వుతూ కనిపిస్తున్న ధనుష్ లుక్, కుబేర గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. చాలా రోజుల తర్వాత ఎక్జయిటింగ్ న్యూస్‌ను షేర్ చేసింది ధనుష్ టీం. ఈ మూవీని ఫిబ్రవరి 21న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ టాలెంటెడ్ నటుడు కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న మరో మూవీ ఇడ్లికడై ణణ%4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది.ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రంలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. వీటితోపాటు ధనుష్ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న సినిమా %చీజుజుఖ%. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ లెక్కన ధనుష్ 2025 ఫస్ట్ హాఫ్‌ను మొత్తం టేకోవర్ చేసేశాడని అర్థమవుతోంది. ఇది ధనుష్ అభిమానులకు పండగే అని చెప్పాలి.



## మూడోసారి.. సూర్య, త్రిష కాంబినేషన్

కోలీవుడ్ హీరో సూర్య శివ దర్శకత్వంలో నటించిన కంగువ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. కాగా సూర్య ఇక నెక్ట్స్ చేయబోయే సినిమాలపై ఫోకస్ పెట్టాడు. ఇప్పటికే స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం లో సూర్య 44 సుధా కొంగర డైరెక్షన్‌లో సూర్య 43కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. వీటితోపాటు ఆర్జే బాలాజీ డైరెక్షన్‌లో సూర్య 45 కూడా చేస్తున్నాడు. కొన్ని రోజుల ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూనే ఉంది. నవంబర్‌లోనే ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్తుందని ఇప్పటికే ఓ అప్‌డేట్ తెరపైకి వచ్చింది. తాజాగా క్రేజీ న్యూస్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ సినిమాలో సూర్యకు జోడీగా చెన్నై సుందరి త్రిష మరోసారి మెరువబోతుందని, దీనిపై అధికారిక రావడమే ఆలస్యమని ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే సూర్య–త్రిష కాంబోలో రాబోయే మూడో సినిమా కానుంది. ఆర్జే బాలాజీ డైరెక్షన్‌లో చేయాల్సి ఉండగా.. ఇప్పుడు ఆ సినిమా స్థానంలో సూర్య 45 చేరిపోయింది. ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.





## చైనాలో విజయ్ సేతుపతి మహారాజ

### రికార్డ్ స్క్రీన్లలో రిలీజ్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి  కాంపౌండ్ వచ్చిన చిత్రం మహారాజ కురంగు బొమ్మై ఫేం నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50గా వచ్చిన ఈ చిత్రం జూన్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై వసూళ్ల వర్షం కురిపించింది. మహారాజ 28 రోజుల థియాట్రికల్ రన్ తర్వాత పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా జులై 12న డిజిటల్ డెబ్యూ ఎంట్రీ ఇచ్చి.. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ చార్ట్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. చాలా రోజుల తర్వాత మరోసారి వార్తల్లో నిలిచింది. మహారాజ ఇక చైనీస్ భాషలో సందడి చేయనుంది. చైనాలో భారీ స్థాయిలో విడుదలవుతూ అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం మహారాజ నవంబర్ 29న చైనా వ్యాప్తంగా 40 వేలకుపైగా స్క్రీన్స్‌లలో విడుదల కానుంది. చైనా ఫిలిం ప్రొడక్షన్ కంపెనీ Yi Shi Films అలీబాబా పిక్చర్స్‌తో భాగస్వామ్యమవుతూ చైనాలో భారీ సంఖ్యలో విడుదల చేస్తున్న భారతీయ సినిమాగా మహారాజ నిలువనుంది. మరి తెలుగు సినిమాను చైనా ప్రేక్షకుల ఎలా రిసీవ్ చేసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.



## రామ్‌తో భాగ్యశ్రీ బోర్సే

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు ప్రకటిస్తూ మేకర్స్ విడుదల చేసిన ప్రీ లుక్‌లో సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు రామ్. రాపో22గా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి తాజాగా హీరోయిన్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అందమైన ప్రయాణంలో భాగమవుతున్న భాగ్యశ్రీబోర్సేకు స్వాగతం పలుకుతూ మేకర్స్ విడుదల చేసిన స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్‌తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన భాగ్య శ్రీ బోర్సే.. ఈ సినిమాలో అందాలు ఆరబోసినా బాక్సాఫీస్ వద్ద సినిమా ఢీలా పడిపోయింది. మరి రామ్ సినిమాతోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.

# మూసీ వరం కావాలి... శాపం కాదు

-మొదటిపేజీ తరువాయి

ఈ నిర్ణయానికి అండగా నిలిచే వ్యక్తికి, వ్యవస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన నేపథ్యంలో ఆ ప్రాంతంలో నివసించే వారిని ఖాళీ చేయాలని కోరుతున్న సంగతి తెలిసిందే. ఖాళీ చేసిన వారిని డబుల్ బెడ్రూ ఇండ్లకు తరలిస్తూ వారికి నివాసం కల్పిస్తోంది.అంతే కాకుండా పర్మిషన్ ఉన్న ఇండ్లకు నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించింది. ఈ క్రమంలో కొంతమంది మాత్రం మూసీ ప్రాంతం నుండి వెళ్లేందుకు ఇష్టపడటం లేదు. దీంతో ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయి. కూల్చివేతలు సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ అనేకసార్లు మూసీ ప్రక్షాళన ఎందుకు చేస్తున్నారో చెప్పుకొచ్చారు. ఇక ఇప్పుడు మరోసారి సోషల్ మీడియా వేధికగా మూసీ అంశంపై పోస్టు పెడుతూ ఎమోషనల్ అయ్యారు.

మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**మూసీ ఒక వరం కావాలి..**

"నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్ధకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి



చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ట్విట్టర్‌లో(ఎక్స్)లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు.

**ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం..**

కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపడతాం..**

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. "రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుంది

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని.. ముఖాముఖీ కార్యక్రమానికి రావడం జరిగిందని అన్నారు. ప్రజావాణితో పాటు.. పార్టీ భావజాలన్ని నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను,ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకున్నామని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎప్పుడు గడిల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని ఉద్ఘాటించారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టీ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా..డైట్ చార్జీలు 40శాతం పెంచి అందిస్తున్నామని చెప్పారు..చాలా పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు.

**ఉద్యోగాలు కల్పించేలా చర్యలు..**

"రాష్ట్ర సాధనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు..ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ప్రక్షాళన చేసి.. 50వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. పదేళ్లలో గ్రూప్– 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలి వదిలేశారు. బీఆర్ఎస్ నేతల కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాల భర్తీ చేస్తున్నాం. మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీనీ సైతం ప్రభుత్వం కట్టనుంది. మహిళ సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం



చేస్తుంది.60 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాం. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం. కుల గణన చారిత్రాత్మక విజయం. దేశానికి తెలంగాణ మోడల్‌గా కుల గణన నడుస్తుంది. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారు. వనరులు ప్రజలకు సమానంగా పంచాలని కోరుకునే వారు కుల గణనకు మద్దతు తెలపాలి" అని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యం

ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు.విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడించారు. అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే ౹ఉఖూఅ ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. ఃఖీూ కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు.మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 ఐఎ లను అడ్వాన్స్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని, వనరులు ప్రజలకు సమానం చేస్తామని హామీ ఇచ్చారు.

# రా సామి... సభకు రా...

## కేసీఆర్ ఇగో టచ్ చేసే పనిలో రేవంత్

**వరంగల్ :** మొన్నటి వరకు గులాబీ దళపతి మౌనం తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా కొనసాగింది. ఇప్పుడు సీఎం రేవంత్ బరస్ట్ అవడం టాక్ ఆఫ్ ది పాలిటిక్స్‌గా మారుతోంది. ఏడాది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తోన్న సభల్లో..బీఆర్ఎస్ అధినేతను టార్గెట్ చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఏకంగా కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలవనివ్వంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిస్తానని చెప్పి ఓడించా..పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా సీట్లే అని చెప్పా.. చేసి చూపించా..మళ్లీ చెప్తున్నా బీఆర్ఎస్ అనే మొక్కను మళ్లీ మొలకెత్తనివ్వను రాసి పెట్టుకోండి అంటూ సవాల్ చేస్తున్నారు రేవంత్. అంతేకాదు దమ్మంటే అసెంబ్లీకి రావాలంటూ గులాబీ దళపతి ఇగోను టచ్ చేసి ప్రయత్నం చేస్తున్నారు సీఎం.మౌనంగా ఫామ్ హౌస్‌లో పడుకుంటే నీ సంగతి తేలవదనుకోకు..నీ ముందు తెలుసు..నీ వెనక తెలుసు..నీ ఉపాయం తెలుసు..ఉబలాటం తెలుసు అంటున్నారు రేవంత్. మొన్నటి వరకు కేసీఆర్ ఎక్స్‌పైరీ మెడిసిన్ అన్న రేవంత్..ఇప్పుడు ఒక్కసారిగా బీఆర్ఎస్ అధినేత టార్గెట్ చేసి మాట్లాడటం హాట్ టాపిక్ అవుతోంది. అయితే కొన్నాళ్లుగా కేసీఆర్ మౌనంగా ఉంటున్నారు. అవసరమనిపిస్తే పార్టీ నేతలను ఫాంహౌస్‌కు పిలిచి మాట్లాడుతున్నారు.ఈ మధ్యే పాలకుర్తి నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడిన గులాబీ బాస్ ఎక్కడా రేవంత్ పేరు ప్రస్తావించలేదు. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైంది.. ఫ్యూచర్ అంతా బీఆర్ఎస్‌దేనని చెప్పారు కేసీఆర్. రేవంత్ మాత్రం కేసీఆర్ చేసిన కామెంట్స్‌ను ప్రస్తావిస్తూ తెలంగాణ ఏం కోల్పోయిందో చెప్పాలంటూనే..పర్సనల్ అటాకింగ్‌కు దిగుతున్నారు. దమ్మంటే అసెంబ్లీకి రా అని సవాల్ చేయడం వెనక..కేసీఆర్‌ను రెచ్చగొట్టే ఎత్తుగడ ఉందన్న చర్చ జరుగుతోంది.వరంగల్ సభలో రేవంత్ చేసిన నాలుగు కామెంట్స్ చాలా ఇంట్రెస్టింగ్‌గా మారాయి. ఫాంహౌస్‌లో



మౌనంగా పడుకుంటే నీ సంగతి తెల్వదనుకోకు..నీ ముందు తెలుసు.. వెనక తెలుసు..నీ ఉపాయం, ఉబలాటం తెలుసు అన్నారు. కేసీఆర్ ఉపాయానికి తన దగ్గర విరుగుడు కూడా ఉందంటున్నారు రేవంత్. అసలు కేసీఆర్ ఫాంహౌస్‌లో ఏం చేస్తున్నారు? ఇదే ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. అందరు అనుకుంటున్నట్లే మౌనంగా ఉంటూ కేసీఆర్ తన పని తాను చేసుకుంటూ పోతున్నారా? కేసీఆర్ చేస్తున్న ఉపాయం ఏంటి? రేవంత్ మాటల్లో అర్థమేంటి.? ఇదే ఇప్పుడు తెలంగాణ గడ్డ మీద హాట్ టాపిక్‌గా మారింది.ఇంతకీ కేసీఆర్ ఏం ప్లాన్ చేస్తున్నట్లు? గులాబీ దళపతి వ్యూహరచనేంటి? కేసీఆర్ వేస్తున్న ప్లాన్ ఏంటో రేవంత్‌కు తెలిసిపోయిందా? అందుకే అంతా తెలుసు..నీ ఉపాయానికి విరుగుడు ఉందంటున్నారా? అసలేం జరుగుతోందనేది ఆసక్తికరంగా మారింది. ఇంతకీ కేసీఆర్ ఏం ప్లాన్ చేస్తున్నారు? దానికి రేవంత్ దగ్గర ఉన్న విరుగుడు ఏంటిది? ఇదే ఇప్పుడు టాక్ ఆఫ్ తెలంగాణ పాలిటిక్స్‌గా మారింది. రేవంత్ దగ్గర ఉన్న విరుగుడు అరెస్టులేనా? అనేది కూడా డిస్కషన్ పాయింట్ అవుతోంది.కేసీఆర్ సైలెంట్‌గా ఉండటంపై తెలంగాణ ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. అయితే ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలనే గులాబీ బాస్ సైలెంట్‌గా ఉంటున్నారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కానీ రేవంత్ మాటలను బట్టి చూస్తుంటే కేసీఆర్ మౌనం వెనక ఏదో ఉందన్న చర్చ తెరపైకి వస్తోంది. అంతేకాదు కేసీఆర్ తన పేరు ప్రస్తావించకుండా విమర్శించడం..ఫాంహౌస్‌లో ఉండే వ్యూహరచణ చేస్తూ ప్రభుత్వంపై వ్యతిరేకత సృష్టిస్తున్నారని రేవంత్ ఆగ్రహంతో రగిలిపోతున్నారట. అందుకే అసెంబ్లీకి రావాలంటూ సవాల్ చేస్తున్నారట. కేసీఆర్ బయటికి వచ్చి తన పేరు ప్రస్తావించి మాట్లాడినా..లేక అసెంబ్లీకి వచ్చినా బీఆర్ఎస్ హయాంలో అక్రమాలు చేశారంటూ కార్నర్ చేసి ఆయనను సైలెంట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట.ఎంతసేపు తాను కేసీఆర్ మీద మాట్లాడుతుంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళు తున్నాయని..కేసీఆర్ తనను విమర్శిస్తే ఆయన మీద మరింత అగ్రెసివ్‌గా కామెంట్స్ చేయొచ్చని రేవంత్ భావిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ మాత్రం రేవంత్‌కు కౌంటర్ ఇవ్వడానికి కేటీఆర్, హరీశ్ ఇద్దరూ చాలంటోంది. రేవంత్ అయితే కేసీఆర్‌నే టార్గెట్ చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే రెచ్చగొట్టి గులాబీ బాస్‌ను ప్రజల్లోకి తీసుకొచ్చే ప్లాన్ జరుగుతోందన్న టాక్ వినిపిస్తోంది. కేసీఆర్ మౌనాన్ని బద్దలు చేయాలని..ఆయన ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చకు ఎండ్ కార్డ్ వేయాలని అనుకుంటున్నారట రేవంత్. అందుకే కేసీఆర్ ఇగోను టచ్ చేసేలా మాట్లాడుతున్నారని అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు.తన మాటలకు కేసీఆర్ రియాక్ట్ అయి అసెంబ్లీకి వస్తే..పొలిటికల్ సినారియోను తనకు అడ్వాంటేజ్‌గా మార్చుకోవచ్చనేది రేవంత్ ప్లాన్ అంటున్నారు. మరి రేవంత్ సవాల్‌ను స్వీకరించి కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా..పోనీ రేవంత్ కామెంట్స్ మీద కేసీఆర్ రియాక్ట్ అయినా అవుతారా అనేది అంటే డౌటే అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. రేవంత్ రెచ్చగొడితే కేసీఆర్ బయటికి వస్తారా లేక ఎప్పుడు మౌనం వీడాలో తనకు తానే నిర్ణయించుకుని బయటికి వస్తారా అనేది చర్చనీయాంశం అవుతోంది. సీఎం, మాజీ సీఎం ఎత్తుగడల్లో ఎవరు పైచేయి సాధిస్తారనే కూడా టైమే డిసైడ్ చేయనుంది.

## డిసెంబర్ 9వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరించేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా గవర్నమెంట్ కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో సర్పంచ్ ఎలక్షన్స్ నిర్వహించాలని భావిస్తోందట.

**పెన్షన్ పెంపుపై నిర్ణయం..**

పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు రేవంత్ సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్స్‌కు ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. ఇంకోవైపు ప్రతిపక్షాలను కూడా టార్గెట్ చేయాలని అనుకుంటున్నారట. ఇందులో భాగంగానే కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని డిసైడ్ అయ్యారట.

## బీఆర్ఎస్ మహాధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ :** మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గిరిజన రైతు ధర్నాకు అనుమతించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది హైకోర్టు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే బీఆర్ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో.. తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది. మహబూబాబాద్‌లో గిరిజన రైతుల మహాధర్నాకు అనుమతి కోరుతూ బీఆర్ఎస్ పార్టీ పోలీసుల అనుమతి కోరింది. కానీ, పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరించారు. తొలుత పోలీసులు ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో.. బీఆర్ఎస్ ముఖ్యనేతలంతా జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. మహా ధర్నాకు అనుతి ఇచ్చే వరకు కదిలేది లేదని ప్రకటించారు. చివరకు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో.. హైకోర్టును ఆశ్రయించారు బీఆర్ఎస్ నేతలు. వాదనలు విన్న ధర్మాసనం.. బీఆర్ఎస్ మహా ధర్నాకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఆయన.. ఇదేం పాలన అంటూ సీఎం రేవంత్‌పై ఘాటైన విరమ్శలు చేశారు.

**కేటీఆర్ పోస్టు సారాంశం..**

'ఇప్పుడు అక్కడ ఎన్నికలు లేవు–మరి ఈ పోలీసుల లాంగ్ మార్చ్ ఏంటి? అక్కడ గొడవలు ఏం జరగలేదు ?–మరి పోలీసుల హెచ్చరికలు ఎందుకు? అసలు మహబూబాబాద్ జిల్లా మానుకోటలో ఏం జరుగుతుంది ? శాంతియుతంగా సభ నిర్వహించుకుంటామంటే అవకాశం కూడా ఇవ్వని దుస్థితి ఎందుకు వచ్చింది ? ఇది ప్రజాపాలన ఎలా అవుతుంది ? ఇది ముమ్మాటికీ నిర్బంధ పాలన, నిరంకుశ పాలన, కంచెల పాలన, కక్ష్యల పాలన, ఆంక్షల పాలన.. మొత్తంగా రాక్షస పాలన.. ఖబర్దార్ రేవంత్.. ఇది తెలంగాణ. ఎంత అణచివేస్తే అంత తిరుగుబాటు వస్తుంది. జై తెలంగాణ.' అంటూ పోస్ట్ చేశారు కేటీఆర్.

**ఖమ్మం మార్కెట్‌లో ధర్నా..**

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం మార్కెట్‌లో ధర్నా చేపట్టనున్నారు. ఈ ధర్నాలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, హరీష్ రావు, గంగుల కమలాకర్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలు పాల్గొననున్నారు. గురువారం రాత్రికే ఖమ్మం చేరుకోనున్నారు మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్. శుక్రవారం ఉదయం 7 గంటలకు పత్తి కొనుగోలు చేయాలంటూ ధర్నా చేపట్టనున్నారు.

## అన్నింటిలో కాంగ్రెస్ సర్కార్ విఫలం

-మొదటిపేజీ తరువాయి

అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారన్నారు. మరోపక్క సివిల్ సప్లై కమిషనర్ 70 లక్షల మెట్రిట్ టన్నుల ధాన్యాన్ని కొంటామని ప్రకటించడం పట్ల ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. మధ్యలో 20 లక్షల మెట్రో టన్నుల ధాన్యం ఎక్కడికి పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన సగం ధాన్యం దళారుల పాలయిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. దళిత గిరిజన అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతోందని విమర్శించారు. కంపెనీ నిర్మాణాల కోసం ఆ భూములను తమ అనుయాయులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. బ్లాక్మెయిల్ రాజకీయాలకు సీఎం తెరలేపుతున్నారన్నారు. రంగనాయక సాగర్ దగ్గర ఇరిగేషన్ భూములను కబ్జా చేశానని తనపై రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణ చేశారని తెలిపారు. పచ్చకామర్ల వాడికి లోకమంతా పచ్చగా అన్నట్లు కబ్జాలు చేసే చరిత్ర రేవంత్ ది అంటూ వ్యాఖ్యలు చేశారు. రైతుల పట్టా భూములను ధరణి ద్వారా 13 ఎకరాలు కొని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. "ఒక గుంట కానీ, ఒక ఎకరా కానీ ఇరిగేషన్ భూమి కానీ, ప్రభుత్వ భూమి కానీ తీసుకున్నట్టు నా చరిత్రలో లేదు. ఏ భూమిని అయితే నేను రిజిస్ట్రేషన్ చేసుకున్నానో ఆ భూమిలోనే నేను కబ్జాలో ఉన్నాను. నువ్వు ఎప్పుడు వస్తావు రా రేవంత్ రెడ్డి. నీ సమక్షంలోనే సర్వే చేద్దాం" అంటూ హరీష్ రావు సవాల్ విసిరారు. ఎన్ని బ్లాక్ మెయిల్ చేసిన భయపడేది లేదని.. బీఆర్ఎస్ పార్టీ తరపున రైతుల పక్షాన రేవంత్‌ను ప్రశ్నిస్తూనే ఉంటామని హరీష్ రావు స్పష్టం చేశారు.

**ఇవి కూడా ఆయన ఖాతాలోనే వేసుకుంటారేమో..!**

రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు

కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి 11 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు ఏ ఒక్క కొత్త నోటిఫికేషన్ రాలేదు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్ల రిక్రూట్‌మెంట్‌ను మాత్రమే భర్తీ చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. కానీ తానేదో కొత్తగా నోటిఫికేషన్లు ఇచ్చి, ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్టు రేవంత్ రెడ్డి బిల్డప్ ఇస్తున్నారు. ఇప్పటికే 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశానని ఆయా వేదికల మీద తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు రేవంత్ రెడ్డి. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన పోలీసు పరీక్షల్లో ఎంపికై, ఉద్యోగాలు పొంది 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లో చేరబోతున్న 8,047 పోలీసు కానిస్టేబుల్‌లకు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. నీతి, నిజాయితీలతో వ్యవహరిస్తూ, శాంతి భద్రతలు కాపాటంలో నిమగ్నం కావాలని, ఉద్యోగ నిర్వహణలో రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండానే పది నెలల్లో 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామని గోబెల్స్ ప్రచారం మొదలు పెట్టిన రేవంత్ రెడ్డి.. ఇవి కూడా ఆయన ఖాతాలోనే వేసుకుంటారేమో అని హరీశ్‌రావు సెటైర్లు వేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.